పీపుల్స్‌డైరీ
వరంగల్
బుధవారం, 9 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 176


# చెరువుల్లోకి 'సెప్టిక్' విషం!

- మురుగు మాఫియా బరితెగింపు...
- నిబంధనలకు తూట్లు... ఎక్కడపడితే అక్కడ పారబోత
- అలంకారప్రాయంగా అమ్మవారిపేట డంపింగ్ కేంద్రం
- నిరుపయోగంగా కేంద్ర ప్రభుత్వ నిధులు
- వ్యర్థాలతో పంటలకు ముప్పు...
- వెదజల్లుతున్న దుర్వాసనతో ఇబ్బందులు
- చోద్యం చూస్తున్న అధికారులు.. ఆందోళనలో రైతులు

**పీపుల్స్‌డైరీ–హన్మకొండ:**

నిబంధనలు గాలికొదిలేసి, పర్యావరణాన్ని నిలువునా నాశనం చేస్తున్నారు సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు. వ్యర్థాల నిర్వహణ కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినా.. కాసుల కక్కుర్తితో పచ్చని వ్యవసాయ క్షేత్రాల సమీపంలోని జలవనరులను కాలుష్య కాసారాలుగా మారుస్తున్నారు.

**అలంకారప్రాయంగా అమ్మవారిపేట డంపింగ్ కేంద్రాలు!**

సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం కోసం, కేంద్ర ప్రభుత్వ నిధులతో బట్టుపల్లి సమీపంలోని అమ్మవారిపేట వద్ద రెండు ప్రత్యేక డంపింగ్ కేంద్రాలను నిర్మించారు. నిబంధనల ప్రకారం సెప్టిక్ ట్యాంక్ వాహనాలు తాము సేకరించిన మానవ వ్యర్థాలను తప్పనిసరిగా అక్కడే డంప్ చేయాలి. కానీ, వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. అక్కడి వరకు వెళ్లడానికి అయ్యే డీజిల్ ఖర్చు, సమయం ఆదా చేసుకోవడం కోసం నిర్వాహకులు అడ్డదారులు తొక్కుతున్నారు. డంపింగ్ కేంద్రాలను పక్కనపెట్టి దారుణానికి తెగబడుతున్నారు.

**పట్టపగలే పచ్చని పొలాలపై విష ప్రయోగం:**

అమ్మవారిపేటలోని డంపింగ్ యార్డులకు వెళ్లకుండా.. రైతుల వ్యవసాయానికి ప్రాణాధారమైన చెరువులు, కుంటలను టార్గెట్ చేస్తున్నారు. వంతెనలు, కట్టల మీద ఆ వాహనాలను నిలిపి, ఏమాత్రం భయం లేకుండా పట్టపగలే ఆ మురుగును పచ్చని నీటి వనరుల్లోకి వదిలేస్తున్నారు. దీనివల్ల నీరు పూర్తిగా విషపూరితం అవుతోంది. ఈ కలుషిత నీటినే రైతులు సాగుకు వినియోగిస్తుండటంతో భూసారం దెబ్బతినడమే కాకుండా, పంటల ద్వారా విషతుల్యమైన రసాయనాలు, బ్యాక్టీరియా మనుషుల శరీరాల్లోకి చేరే ప్రమాదం పొంచి ఉంది. ఆ చుట్టుపక్కల ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతూ, రోగాలకు నిలయంగా మారుతోంది.



**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

ప్రభుత్వ ఆశయాన్ని నీరుగారుస్తూ, సెప్టిక్ ట్యాంక్ మాఫియా ఇంత బహిరంగంగా పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. లక్షల రూపాయల కేంద్ర నిధులతో నిర్మించిన డంపింగ్ కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే వీరు ఇంతగా బరితెగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా మున్సిపల్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిద్రలేవాలని ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల్లో వ్యర్థాలు పారబోస్తున్న సెప్టిక్ ట్యాంక్ వాహనాలను వెంటనే సీజ్ చేసి, నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అలాగే, ప్రతి వాహనం తప్పనిసరిగా అమ్మవారిపేట డంపింగ్ కేంద్రానికే వెళ్లేలా కఠిన నిఘా (జీపీఎస్ ట్రాకింగ్ లాంటివి) ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







# అధికారుల మౌనం... దేనికి సంకేతం..!

- హుస్నాబాద్‌లో చెరువు భూమి ఆక్రమణపై క్లారిటీ ఇవ్వరా?
- అధికారులు స్పందించకపోవడంపై స్థానికుల ఆగ్రహం!
- అక్రమాల పునాదిపై భారీ ఫంక్షన్ హాల్ నిర్మాణం?
- రాజకీయ పలుకుబడిపైనా అనుమానాలు
- యంత్రాంగం ఇప్పటికైనా కదులుతుందా...?






**హుస్నాబాద్: పీపుల్స్ డైరీ నిఘా టీం :** ఒకవైపు చెరువులు, కుంటల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా పేరిట చెరువుల్లో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ, వాటి సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కానీ, జిల్లాల్లో మాత్రం చెరువు భూముల ఆక్రమణల పర్వం ఇంకా యథేచ్ఛగా కొనసాగుతూనే ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఒక చెరువు భూమి ఆక్రమణకు గురైందనే వార్త ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణ ప్రాంగణంలోని ఓ చెరువుకు చెందిన ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్ పరిధిలోని భూమిని కొంతమంది కబ్జా చేసి ఏకంగా ఓ భారీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అనుమతులు ఎలా వచ్చాయి?**

ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ, చెరువు పరిధిలోని భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధిత అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.

**ఇది నిజంగానే చెరువు భూమి కబ్జానా?**

స్థానిక రెవెన్యూ, నీటిపారుదల ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ అధికారులు ఈ నిర్మాణం జరుగుతున్న సమయంలో ఎందుకు అడ్డుకోలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చారా? లేక అక్రమ నిర్మాణం అని తెలిసి కూడా చూసీచూడనట్లు వ్యవహరించారా అని స్థానిక ప్రజలు, పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు.

**చర్యలు తీసుకోరా? అధికారులు మౌనమే సమాధానమా?**

రాజధాని ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై విరుచుకుపడుతున్న ప్రభుత్వం, జిల్లాల్లో జరుగుతున్న ఇలాంటి ఆక్రమణలపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ నిర్మాణం పూర్తయి ఫంక్షన్ హాల్ నడుస్తున్నా అధికారులు మౌనం వహించడం వెనుక ఏవైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సర్వే నిర్వహించి చెరువు సరిహద్దులను సవరించాలని, ఒకవేళ ఆక్రమణ నిజమేనని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి నిజానిజాలు తేలుస్తారో లేక మౌనమే సమాధానంగా ఉంటారో వేచి చూడాల్సి ఉంది.

# లగ్గం ఆశకు సైబర్ వల...

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్టర్ చేయాలంటే రూ.5 వేలు పంపండి. అబ్బాయి తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఇస్తాం. మరికొన్ని మంచి ప్రొఫైల్స్ కూడా పంపిస్తాం అంటూ నమ్మిస్తారు. పెళ్లి సంబంధం కుదిరే ఆశతో తల్లిదండ్రులు డబ్బులు పంపిస్తారు. డబ్బులు అందిన కొద్దిసేపటికే అబ్బాయి తల్లిదండ్రుల పేరుతో ఓ ఫోన్ నంబర్ ఇస్తారు. కానీ ఆ నంబర్‌కు కాల్ చేస్తే.. "ఈ నంబర్ ప్రస్తుతం పనిచేయడం లేదు" అనే సమాధానం వస్తోంది. మ్యాట్రిమోనీకి ఫోన్ చేస్తే.. స్విచ్ఛాఫ్ వస్తుంది. వాట్సాప్‌లో పంపిన ప్రొఫైల్ లేదు.. ఫోన్ కాల్ చేసిన వ్యక్తి లేడు.. డబ్బులు మాత్రం తిరిగి రాక తల్లిదండ్రులు సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోతున్నారు.

వీటితోపాటు మరో తరహాలోనూ ఈ మోసాలు జరుగుతున్నాయి. ముందుగా పేరున్న మ్యాట్రిమోనీ సంస్థల్లో కొంత మొత్తాన్ని చెల్లించి.. అక్కడి ప్రొఫైల్స్‌ను పరిశీలిస్తారు. పక్కా వ్యూహంతో వారికి నచ్చిన ప్రొఫైల్స్ పట్టుకుని వేటకు బయలు దేరుతారు. ఎక్కువ కాలంగా సంబంధం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు.. వయసు దాటిపోతున్న యువతీ యువకులు.. రెండో పెళ్లి కోసం చూస్తున్నవారు.. ఇలా ప్రత్యేకంగా టార్గెట్ చేసుకుంటారు. ఆ తర్వాత తామే మ్యాట్రిమోనీ నిర్వాహకులమని పరిచయం చేసుకుని.. మీకు మంచి సంబంధం కుదురుస్తాం అంటూ రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అడ్వాన్స్ తీసుకుంటారు. డబ్బులు చేతికి వచ్చాక ఫోన్ ఎత్తరు. ఒకవేళ ఎత్తినా.. సంబంధం మాట్లాడుతున్నాం.. కొంత సమయం పడుతుంది అంటూ కాలయాపన చేస్తారు. చివరకు పూర్తిగా అందుబాటులో లేకుండా పోతారు.

**చిన్న మొత్తమే.. కానీ పెద్ద వల..**

మ్యాట్రిమోనీ సంస్థల పేరుతో మోసగాళ్లు పక్కా వ్యూహంతో బాధితులను మోసం చేస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.5 వేలు.. రూ.10 వేలు మాత్రమే తీసుకుంటారు. బాధితులు కూడా "ఇంత చిన్న మొత్తానికి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. కానీ ఇలాంటి వాళ్లు పదుల సంఖ్యలో.. వందల సంఖ్యలో కుటుంబాలను టార్గెట్ చేస్తే.. అదే పెద్ద మొత్తంగా మారుతుంది.

**నానాటికి పెరుగుతున్న బాధితుల సంఖ్య..**

ఈ తరహా మ్యాట్రిమోనీ కాల్స్ ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వస్తున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. చిన్న మొత్తాల్లోనే మోసం చేస్తుండటంతో చాలామంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. అందుకే బయటకు కనిపించే కేసుల కంటే.. వాస్తవంగా మోసపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మోసాలపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

- కేటీఆర్, బీఆర్ఎస్ నేతల అరెస్ట్..
- బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద రణరంగం..
- రాళ్లు, కుర్చీలతో ఇరుపార్టీ శ్రేణుల దాడులు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్ బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావుతో పాటు పలువురు ఆ పార్టీ ముఖ్య నేతలను పోలీసులు అరెస్ట్ చేసి నగరంలోని వేర్వేరు పోలీస్ స్టేషన్లకు తరలించిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని తీవ్ర ఆందోళన చేపట్టారు. ఇదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు పరస్పరం వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కొద్దిసేపటికి వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.

పరిస్థితి అదుపు తప్పడంతో కొందరు కార్యకర్తలు కుర్చీలు, రాళ్లు విసురుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ పార్టీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. అరెస్ట్ చేసిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళన కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా అక్కడికి చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఒకరిపై ఒకరు నినాదాలు చేసుకుంటూ కార్యకర్తలు ముందుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకోగా, పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చినట్లు సమాచారం. రాళ్లు, కుర్చీలతో పరస్పరం దాడులు జరిగినట్లు ప్రత్యక్షంగా ఉన్నవారు చెబుతున్నారు. ఈ ఘటనలో పలువురికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఘర్షణలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు కార్యకర్తలు గాయపడినట్లు సమాచారం. ఓ మహిళా కార్యకర్త చేతికి తీవ్ర గాయమైందని.. చేయి విరిగినట్లు సమాచారం.

# ఏదో ఉంది...!

- 'పీపుల్స్‌డైరీ' ప్రశ్నలకు సింగరేణి బదులేది...!
- యవ్వారంపై పెరుగుతున్న అనుమానాలు...
- బరువు తేడాతో జరుగుతున్న భారీ అక్రమం?

**మణుగూరు, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** ప్రజల పక్షాన ప్రశ్నించే బాధ్యతతో 'పీపుల్స్ డైరీ' దినపత్రిక ఇటీవలి కాలంలో బొగ్గు రవాణా బరువులపై వరుస కథనాలతో ప్రశ్నలు లేవనెత్తింది. రికార్డుల్లో ఒక బరువు.. ఇన్వాయిస్‌లో మరో బరువు కనిపిస్తున్న వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. అయితే ప్రశ్నలు బయటకు వచ్చినా.. సమాధానం మాత్రం ఇంకా నిద్రలోనే ఉన్నట్టుగా కనిపిస్తోంది. సింగరేణి రికార్డుల్లో బొగ్గు బరువు 29.61 టన్నులుగా ఉండగా, సంబంధిత ఇన్వాయిస్‌లో 32.320 టన్నులుగా నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. రెండు లెక్కల మధ్య 2.710 టన్నుల వ్యత్యాసం కనిపిస్తోంది. ఇదే అంశంపై 'పీపుల్స్ డైరీ' పత్రికలో కథనం ప్రచురితమైంది. అసలు బరువు ఎంత? ఏ రికార్డు ప్రామాణికం? ఈ తేడా ఎలా వచ్చింది? అన్న ప్రశ్నలను అధికారుల ముందుంచింది.

**సమాధానం ఇవ్వకుండా మౌనమెందుకు?**

పీపుల్స్‌డైరీ కథనాలపై ఇప్పటివరకు సమాధానాలు కాపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వేబ్రిడ్జి రికార్డులో ఎంత బరువు నమోదైంది? ఇన్వాయిస్‌లో 32.320 టన్నులు ఎందుకు నమోదయ్యాయి? సింగరేణి రికార్డుల్లో 29.61 టన్నులు ఎలా వచ్చాయి? 2.710 టన్నుల తేడాకు కారణమేంటి? లాంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని జనం ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి తప్పిదం జరగలేదని అధికారులు భావిస్తే సంబంధిత రికార్డులతో స్పష్టం చేయవచ్చు. తూకం ప్రక్రియలో పొరపాటు జరిగితే వెల్లడించవచ్చు. రికార్డుల మధ్య తేడాకు సరైన కారణం ఉంటే ప్రజలకు తెలియజేయవచ్చు.

ఒకే రవాణా వ్యవహారంలో రెండు రికార్డుల్లో రెండు వేర్వేరు బరువులు కనిపిస్తే దానిపై స్పష్టత రావాల్సిందే. వెయ్‌బ్రిడ్జి స్లిప్, ఇన్వాయిస్, డిస్పాచ్ రికార్డులు, తూకం వివరాలను పరిశీలిస్తే వాస్తవం తేలే అవకాశం ఉంది. 2.710 టన్నుల తేడా చిన్న ప్రశ్న కాదు. దానికి సమాధానం చెప్పడం కూడా పెద్ద విషయం కాదు. అయినా ఎందుకు క్లారిటీ ఇవ్వడంలేదనే సందేహం వ్యక్తమవుతోంది. అధికారుల నుంచి ఖచ్చితమైన సమాధానం వచ్చేవరకు పీపుల్స్ డైరీ దినపత్రిక ప్రశ్నించడం కొనసాగిస్తుంది. సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోలేరు.

ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి 29.61 టన్నులు - 32.320 టన్నుల మధ్య ఉన్న 2.710 టన్నుల వ్యత్యాసంపై అధికారిక వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# సెల్ఫ్‌గోల్... మైండ్‌గేమ్

- గులాబీ అనుకున్నదొక్కటి... అయిందొక్కటి...
- కాంగ్రెస్‌ను ఆడుకుందామనుకుంటే, బీఆర్ఎస్‌కే ఆత్మరక్షణ పరిస్థితి
- తాతా మధు తీరుతో మారిన అసెంబ్లీ రాజకీయాల ట్రాక్
- సొంత ఎమ్మెల్యే వ్యవహారంపై సమాధానం కరువు...
- అధికార పక్షంపై ఎదురుదాడి?
- కాంగ్రెస్‌కు దొరికిన అనుకోని అస్త్రం

**వల్లంపట్ల క్రిష్ణాకర్–నెట్‌వర్క్ ఇన్‌చార్జి :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వేళ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం ముదిరింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి.. ప్రజా సమస్యలపై తమ తడాఖా చూపించాలి అనే లక్ష్యంతో బీఆర్ఎస్ చేపట్టిన ఆందోళన అనూహ్య మలుపు తీసుకున్నట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు వేసిన ఎత్తుగడ.. చివరకు బీఆర్ఎస్‌నే ఆత్మరక్షణలోకి నెట్టిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

దీనికి ప్రధాన కారణంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాతా మధు వ్యవహారం రాజకీయంగా తెరపైకి వచ్చింది. అసెంబ్లీ స్పీకర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీయడంతో.. ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య జరగాల్సిన అసలు రాజకీయ పోరాటం కాస్తా వ్యక్తిగత వ్యాఖ్యలు, సభా మర్యాదలు, ఎమ్మెల్యేల ప్రవర్తన చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది.

**అనుకున్నది ఒకటి.. జరిగినది మరొకటి! :** బీఆర్ఎస్ వ్యూహం ప్రకారం చూస్తే అసెంబ్లీ సమావేశాల ప్రారంభమే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కీలక అవకాశంగా భావించినట్టు కనిపించింది. ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీలు, పాలనా వైఫల్యాలు వంటి అంశాలను ముందుకు తెచ్చి కాంగ్రెస్‌ను రక్షణాత్మక స్థితిలోకి నెట్టాలని ఆ పార్టీ భావించింది. కానీ తాతా మధు వ్యాఖ్యలతో చర్చ దిశే మారిపోయింది. ప్రభుత్వ వైఫల్యాలపై సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ కంటే.. స్పీకర్‌పై తమ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పుకోలేక డైవర్షన్ రాజకీయాలకు తెరలేపినట్టు స్పష్టమవుతోంది. అంటే.. ప్రత్యర్థిని ఇరుకున పెట్టేందుకు ప్రారంభమైన రాజకీయ ఎపిసోడ్ చివరకు సొంత పార్టీని వివరణ ఇచ్చే స్థితికి తీసుకొచ్చిందన్న మాట.

**తప్పును ఒప్పుకోకుండా.. 'రివర్స్ మైండ్‌గేమ్' :** రాజకీయాల్లో ఒక అంశాన్ని ఎంతసేపు చర్చలో ఉంచాలన్నది కూడా వ్యూహమే. తాతా మధు వ్యాఖ్యలపై వివరణ ఇవ్వడం లేదా ఆ వ్యాఖ్యలను ఖండించడం కంటే.. ఆందోళన సమయంలో తమ ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరును బీఆర్ఎస్ ప్రధాన అంశంగా మార్చే ప్రయత్నం చేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు.. తమ మహిళా ఎమ్మెల్యే చీర లాగారంటూ, తమను అసెంబ్లీకి వెళ్లకుండా అక్రమంగా అడ్డుకున్నారంటూ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం ద్వారా రాజకీయ చర్చను మరో వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అధికార పక్షం ఆరోపిస్తోంది.

ఇక్కడే 'రివర్స్ మైండ్‌గేమ్' అనే రాజకీయ పదం తెరపైకి వస్తోంది. సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ప్రశ్న వస్తే.. ప్రత్యర్థి వ్యవహారాన్ని ముందుకు తేవడం. తమ చర్యలపై చర్చ మొదలైతే.. అధికార పార్టీ చర్యలను ప్రశ్నించడం. ఆత్మరక్షణ అవసరమైన చోట.. ఎదురుదాడినే ప్రధాన ఆయుధంగా మార్చడం లాంటి అంశాలు బీఆర్ఎస్ వ్యవహారంలో కనిపిస్తున్నాయి.

**కాంగ్రెస్‌కు అనుకోని 'అస్త్రం' :** కాంగ్రెస్ పార్టీకి కూడా ఇది రాజకీయంగా ఉపయోగపడే పరిణామమే. ప్రభుత్వం ఎదుర్కొంటున్న అంశాలపై ప్రతిపక్షం దూకుడుగా ముందుకు వస్తున్న సమయంలో.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలు అధికార పక్షానికి ఎదురుదాడి చేసే అవకాశం కల్పించాయి. ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సంధించాల్సిన ప్రశ్నల స్థానంలో.. ప్రతిపక్ష ఎమ్మెల్యే ప్రవర్తనను కాంగ్రెస్ ప్రశ్నించే అవకాశం వచ్చింది.

# నన్ను తిడితే... మీకెందుకు ఆవేశం

ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికారు, సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి తీవ్రంగా అవమానించారు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే, రక్షణ కల్పించాల్సిన పోలీసులే రివర్స్ కేసులు పెట్టారు" అని హరీష్ రావు ఆరోపించారు. ఈ ఘటనను యావత్ తెలంగాణ మహిళలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. చట్టసభ గౌరవ సభగా ఉండాల్సింది పోయి కౌరవ సభగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**'ముందు నా సంగతి తేల్చండి'.. భావోద్వేగానికి గురైన స్పీకర్ గడ్డం ప్రసాద్!**

హరీష్ రావు వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ సభ్యుల నినాదాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "మీరు లొల్లి పెడితే నేను భయపడను" అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మహిళా నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "సబితమ్మ, సునీతమ్మ, కోవా లక్ష్మీ అంటే నాకు అత్యంత గౌరవం. వాళ్లు నాకు తోబుట్టువులతో సమానం. సబితమ్మకు జరిగిన ఘటనపై నేనే స్వయంగా విచారణ జరిపించాలని అధికారులను కోరాను" అని తెలిపారు. అయితే, సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనపై ఆవేదన వ్యక్తం చేస్తూ.. "హరీష్ రావు.. ముందు నన్ను అవమానించిన అంశంపై మాట్లాడు! నా పట్ల అసభ్యంగా ప్రవర్తించారు, నా కన్న తల్లిదండ్రులను అవమానకరంగా మాట్లాడారు. ముందు ఆ సంగతి తేల్చండి" అని అసహనం వ్యక్తం చేశారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
బుధవారం, 9 సెప్టెంబరు 2026
సంపుటి : 18, సంచిక : 176


# ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపాలని డిమాండ్-సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

## హసన్‌పర్తిలో బీజేపీ మహాధర్నా



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులు, ఉద్యోగులు, నిత్యం ప్రయాణించే ప్రజల సౌకర్యార్థం హసన్‌పర్తి బస్టాండ్ వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మహాధర్నా నిర్వహించారు. బీజేపీ మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర నాయకులు గురుమూర్తి శివకుమార్, హసన్‌పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ.. హసన్‌పర్తి మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఇక్కడ ఆగకపోవడంతో వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే ఆర్టీసీ డిపో మేనేజర్, రీజినల్ మేనేజర్‌లకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కూడా సమస్యను వివరించి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించకపోవడం బాధాకరమన్నారు. ప్రజల కనీస అవసరాలు, సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తక్షణమే హసన్‌పర్తి జంక్షన్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గంట రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్‌రావు, సిద్ధం నరేష్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జనగామ జిల్లా కిసాన్ మోర్చా ఇన్‌చార్జి ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాంచందర్‌రెడ్డి, పెంబర్తి సర్పంచ్ కుమారస్వామి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ తాతా మధు రాజీనామా చేయాలి- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

- స్పీకర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి.
- ప్రతిపక్ష నేతగా కెసిఆర్ ఈ అంశంపై స్పందించాలి
- టిఆర్ఎస్ నేతల అహంకారానికి ఇది నిదర్శనం.
- ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.



**ఇల్లంతకుంట సెప్టెంబర్08 పీపుల్స్ డైరీ :** అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా, అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరం అని అన్నారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు. విధానాలపై విమర్శలు చేయవచ్చు. కానీ ఒక రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులను అలంకరించినప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకరమైన వ్యవహారశైలి ఇంకా కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు. సదరు ఎమ్మెల్సీ పై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలనిఅన్నారు. నిన్న జరిగిన ఎల్పీ మీటింగ్ లో శాసనసభాపతిని అవమానించేలా మాట్లాడమని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ప్రోత్సహించారా అన్నారు. మాజీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ప్రజా సమస్యలపై అసెంబ్లీ లో మాట్లాడాలనే చిత్తశుద్ధి లేదన్నారు.

# జింక లావణ్య పిలుపుతో టిఆర్పి లోకి మహిళలు! చేరిక



**కరీంనగర్ సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ పట్టణంలోసోషల్ మీడియా వేదికగా మహిళలకు జింక లావణ్య ఆహ్వానం... స్వచ్ఛందంగా పార్టీలో చేరిన సుష్మ, పద్మ అర్ణకొండ గ్రామానికి చెందిన సుష్మ, పద్మ తెలంగాణ రాజ్యాధికార పార్టీలో స్వచ్ఛందంగా చేరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జింక లావణ్య మహిళలను రాజకీయాల్లోకి ఆహ్వానిస్తూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేస్తున్న ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. ఆమె మాటలు, మహిళల పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు ఆకర్షితులైన సుష్మ, పద్మ స్వచ్ఛందంగా పార్టీలో చేరారు.

**మహిళలకు ధైర్యం... రాజకీయాల్లో జింక లావణ్య కొత్త దారి!**

మహిళలు రాజకీయాల్లో కేవలం ప్రేక్షకులుగా కాకుండా నాయకులుగా ఎదగాలనే లక్ష్యంతో జింక లావణ్య చేస్తున్న కృషి అభినందనీయమని పార్టీలో చేరిన మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాంద్ పాషా. మహబూబ్. పార్టీ కార్యకర్తలు గుండోజు సదానందం, గుండోజు పద్మ, జాడల పద్మ జాడల ముత్తమ్మ, గుండోజు పద్మలు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జింక లావణ్యను ఘనంగా అభినందించారు. మహిళలను రాజకీయంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆమె చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. మహిళల సమస్యలపై గళమెత్తుతూ, ప్రతి మహిళకు రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పించేందుకు జింక లావణ్య చేస్తున్న ప్రయత్నాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని వారు తెలిపారు. “మహిళలకు అవకాశం ఇస్తే వారు నాయకత్వం వహించగలరు... మహిళల శక్తిని రాజకీయ శక్తిగా మార్చడమే మా లక్ష్యం” అని జింక లావణ్య పేర్కొన్నారు. మహిళల నుంచి వస్తున్న ఈ స్వచ్ఛంద స్పందనతో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో మహిళా విభాగం మరింత బలోపేతం అవుతోందని పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనలకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

- హామీలు అడిగితే పోలీసులతో దాడులా..?
- డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన గండ్ర జ్యోతి...
- 1000 రోజుల పాలనలో 6 గ్యారెంటీలు, 420 హామీలు, 3 డిక్లరేషన్లు ఏమయ్యాయి..?
- ప్రజా వేదిక అసెంబ్లీ సాక్షిగా అడ్డుకోవడం దుర్మార్గం...
- మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వ తీరు దారుణం..
- ప్రజాతీర్పును అవమానిస్తే.. ఆ ప్రజలే బుద్ధి చెప్పుతారు..
- భూపాలపల్లి జిల్లా బీ ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు గండ్ర జ్యోతి..






**భూపాలపల్లి సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ..** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు, డిక్లరేషన్లలో ఇప్పటి వరకు ఏదీ అమలు కాలేదని, హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సెప్టెంబర్ 2 నుంచి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ చాతగాని ప్రభుత్వం స్పందించకపోవడంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారు మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు.. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి జయశంకర్ గారి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రజా సమస్యలను లేవనెత్తేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అడ్డుకున్న తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు హేయమైనచర్య, మహిళా ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే వారిపై పోలీసులతో దాడులు చేయించడం ఏమిటని ప్రశ్నించారు. 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. ఈ వ్యతిరేకతను చూసి ప్రభుత్వం ఫ్రస్టేషన్‌కు గురవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్‌లోకి రావాలని ఒత్తిడి చేయడం, రాకపోతే కక్షపూరితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజా ప్రతినిధులను గౌరవిస్తూ, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్షలకు పాల్పడటం సరికాదన్నారు. కక్షపూరిత రాజకీయాలు చేసిన వారు ఎక్కువకాలం నిలిచిన చరిత్ర లేదు ప్రజా నాయకులు ప్రజల కోసం పనిచేయాలి అందరినీ ప్రేమ, ఆప్యాయత, గౌరవంతో చూడాలి అని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి గార్లపై మరియు తదితర ప్రజా ప్రతినిధుల పట్ల వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల కోసం ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులపై జరిగిన ఘటనలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షమాపణ చెప్పాలి, లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో మా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా చట్టం, న్యాయం వైపు నిలబడాలని కోరారు. ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మారుతుంటాయని, కానీ పోలీసులు తమ ఉద్యోగ బాధ్యతలను కొనసాగించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. రాజకీయ పార్టీలు మారుతాయి, ప్రభుత్వాలు మారుతాయి కానీ పోలీసులు తమ ఉద్యోగాల్లోనే ఉంటారు. కాబట్టి న్యాయం ఎటువైపు ఉంటే అటువైపు నిలబడి విధులు నిర్వర్తించాలి, అతి ఉత్సాహంతో వ్యవహరించడం మంచిది కాదు అని అన్నారు. అధికారం ప్రజలకు సేవ చేయడానికి ఇచ్చిందే తప్ప ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి కాదని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు కూడా సమాన గౌరవం ఇవ్వాలని సూచించారు. మేము చెప్పిందే వేదం, మేము చెప్పిందే జరగాలి అనే ధోరణి ప్రజాస్వామ్యం లో చెల్లదు, అధికారం శాశ్వతం కాదు, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారు అని అన్నారు.

# తాత మధును కఠినంగా శిక్షించాలి

## దళిత స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన తాతా మధు ఎమ్మెల్సీ పదవి నుండి భరతరఫ్ చేయాలి



**కమలాపూర్ సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ ) :** కమలాపురం మండల కేంద్రంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు అసభ్యకరమైన వాక్యాలను ఖండిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. అలాగే దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ను వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి భారతరఫ్ చేయాలని కమలాపూర్ మండల దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని భారీ నిరసన కార్యక్రమం చేపట్టి, బిఆర్ఎస్ పార్టీ ఐచీూ లోనే దళిత వ్యతిరేకత ఉన్న విషయాన్ని గ్రహించి కూడా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లాంటి నాయకులు కేసిఆర్ తో ఉండడం చాలా సిగ్గుచేటు అన్న విషయమని తెలుపనైనది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, బాలసాని రమేష్ గౌడ్, తౌటం రవీందర్, మాట్ల రమేష్, విష్ణు దాస్, వంశీధర్ రావు, బొల్లం రాజిరెడ్డి, పుల్ల శ్రీనివాస్, పోడేటి బిక్షపతి, పాక చంద్రమౌళి, కుమ్మరి శ్రీకాంత్, గాలిబ్ నవీన్, కుమ్మరి ప్రశాంత్, మాట్ల కళ్యాణ్, మొండెద్దుల నాగరాజు, నాంపల్లి ప్రభాకర్, మాట్ల రవీందర్, గంధసిరి అనిల్, జన్ను బిక్షపతి, చేరాల రోహిత్, మనీష్, తాటిపాముల రాములు, నల్లని సురేష్, శనిగరపు రమేష్, సుభాష్, పుల్ల ఐలయ్య, సురేష్, అబ్బుర వేణి, అనిల్, పాక అనిల్, పల్లె సమ్మిరెడ్డి, గంధసిరి బిక్షపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా- కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి కుమార్ మాదిగ డిమాండ్



**జమ్మికుంట సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ :** అసెంబ్లీ సాక్షిగా ఉన్నత పదవిలో ఉన్న దళిత బిడ్డ అయినా స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని వెంటనే మధుపై బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని ఆయన ఒక పత్రిక సమావేశంలో డిమాండ్ చేశారు ఒక దళిత స్పీకర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని, ఆనాడు దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు అదే దళిత జాతికి చెందిన బిడ్డ స్పీకర్ అవడం పట్ల జీర్ణించుకోలేకపోతున్నారనీ మండిపడ్డారు ప్రజాస్వామ్యానికి ఇదొక చీకటి దినమని, ప్రజల సమస్యలపై చర్చించాల్సిన వారు సభ వెలుపల ఇలా దుర్భాషలాడడం, పదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ప్రతిపక్షంలో కూడా అదే పద్ధతిలో వ్యవహరించడం బిఆర్ఎస్ పార్టీకే చెందిందని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలపై ఉపేక్షించేదిలేదని మధుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

# నేటి ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ జాతీయ సదస్సును జయప్రదం చేయండి


## ఎమ్మార్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జి మాట్ల వెంకటస్వామి




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ ) :** సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధనే ధ్యేయంగా, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి నేడు మడికొండలోని సత్య సాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ -- ఎంఎస్పీ జాతీయ సదస్సును కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఈ జాతీయ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశ ప్రకటన కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రమేష్, రాంనగర్ గ్రామ అధ్యక్షులు కనకం రమేష్, నాయకులు మాడ్గుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వివో సంఘ భవనాలకు భూమీ దానం

## పత్రాలను అందచేసిన డాక్టర్ పరిపాటి శరత్ కుమార్ రెడ్డి



**వీణవంకసెప్టెంబర్09 ( పీపుల్స్ డైరీ) :** మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలో రెండు వివో సంఘాలకు భవనాల నిర్మాణానికి మూడు గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన పరిపాటి శరత్ కుమార్ రెడ్డి భూదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్ధన్ రెడ్డి కుమారుడు డాక్టర్ పరిపాటి శరత్ కుమార్ రెడ్డి ( అపోలో ఆర్థోపెడిక్ సర్జన్ హైదరాబాద్ ). తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ ప్రోద్బలంతో రెండు వివో సంఘాలకు గుంటన్నర భూమి చొప్పున, మూడు గుంటల భూమిని, మంగళవారం రిజిస్ట్రేషన్ చేసి విరాళంగా అందజేశారు. అనంతరం మహిళ సంఘ సభ్యురాళ్లు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధిలో భాగంగా మహిళా సంఘాలకు భూదానం చేసిన డాక్టర్ శరత్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య, వార్డు సభ్యురాలు పుష్పలీల, వివోల అధ్యక్షురాళ్లు మంజుల, మౌనిక, సీఏలు లక్ష్మి, పుష్ప సంఘ సభ్యురాలు నాగజ్యోతి, లతా శ్రీ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
బుధవారం, 9 సెప్టెంబరు 2026
సంపుటి : 18, సంచిక : 176


# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురి అరెస్ట్



**రేగొండ సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ..**రేగొండ గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వెక్తులను రేగొండ పోలీసులు అరెస్ట్ చేశారు.రేగొండ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం రేగొండ పోలీస్ స్టేషన్ కు అందిన సమాచారం మేరకు రేగొండ ఎసై హేమ పోలీసు సిబ్బంది సీసీస్ భూపాలపల్లి నార్కోటిక్ డాగ్ సహకారంతో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయగా ఈ క్రమంలో మండలంలోని భగీర్తి పేట ఆర్చి వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వెక్తులను అదుపులోకీ తీసుకోని స్టేషన్ పరిధిలో విచారించగ వారి వద్ద గంజాయి ఉన్నట్టు గుర్తించారు. భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం దీక్ష కుంట గ్రామానికి చెందిన పొనగంటి దేవేందర్ అలియాస్ దేవ్, అంబాలా శివ, బొల్లం అనిల్ కుమార్ కర్ల్ మర్క్స్ కాలనీ భూపాలపల్లి వసూసులుగా గుర్తించమని తెలిపారు. వారి వద్ద నుండి 1 కిలో 180 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. బొల్లం అనిల్ కుమార్ తెలిపిన సమాచారంతో భూపాలపల్లి ఆరవ గని కాలనీ పరిసరాల్లోని గుడిసెల వద్ద క్లూస్ టీమ్ స్నిపర్ డాగ్ సహాయంతో తనిఖీ నిర్వహించగా పొదల్లో మరో పది గ్రాముల గంజాయి లభ్యం అయ్యిందని చెప్పారు. మొత్తం 1 కిలో 190 గ్రాముల గంజాయి సుమారు 59,500 రూపాయల విలువ ఉంటుందన్నారు. నిందితుల వద్దనుండి మూడు సెల్ పొన్స్ సిజ్ రేగొండ స్టేషన్ మల్కానాలో భద్రపరిచామన్నారు. గంజాయి సరఫరా కోసం ఒడిశా ప్రాంతం నుండి తీసుకువచ్చి భూపాలపల్లి, హన్మకొండ, పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రస్తున్నట్టు ఒప్పుకున్నారని ఎస్సై సుధాకర్ తెలిపారు. ఈ కేసుకు సంబందించిన ఇతర వెక్తులను కూడ పట్టుకుంటామని ఎవరైన గంజాయి సేవించిన సరఫరా చేసిన ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేసి అరెస్ట్ చేస్తామని గంజాయి అమ్మిన కొన్న కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు..

# నూతన మండల ఇంచార్జి విద్యాధికారి శంకర్ నాయక్‌కు సన్మానం

**బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 ( పీపుల్స్ డైరీ):** భీమదేవరపల్లి మండలానికి మండల నూతన ఇంచార్జి విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శంకర్ నాయక్ ని బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీ మోహన్ నాయక్ పాల్గొని,నూతన ఎంఈఓ శంకర్ నాయక్ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... నూతన ఇంచార్జి ఎంఈఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భుత్వంలో యోగా ప్రాధాన్యతకు పెద్దపీట వేస్తూ కొత్తగా నియమితులైన యోగా టీచర్ల సేవలను కూడా సక్రమంగా వినియోగించుకొని,వారి ఆధ్వర్యంలో పాఠశాలల్లో యోగా మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దొంగల రాణప్రతప్ ,వైస్ ప్రెసిడెంట్ బొజ్జపురి పృధ్వీరాజ్ , రాజు నాయక్ పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డి పల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**భూపాలపల్లి సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లిజిల్లా:గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బి.శ్రీకాంత్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ కార్డులను రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత,రేషన్ డీలర్ తులసి,వార్డ్ మెంబర్లు గోపి శరత్ బాబు ప్రియాంక పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం




**హసన్‌పర్తి, సెప్టెంబర్ 8 (హసన్ పర్తి) :** వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ పిలుపునిచ్చారు. 66వ డివిజన్ కేంద్రంలోని హసన్ పర్తి సుజాత విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం 'మట్టి వినాయకుడిని పూజిద్దాం-- పర్యావరణాన్ని కాపాడుదాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో మట్టి వినాయక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా శాంతారాం కర్ణ మాట్లాడుతూ.. పీఓపీ, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై జలచరాలు, పశుపక్ష్యాదులు, మానవాళికి హాని కలిగే అవకాశం ఉందన్నారు. మట్టి గణపతిని పూజించడం సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు ప్రకృతి పట్ల మన బాధ్యతను చాటుతుందని పేర్కొన్నారు.పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాలగా గత 30 ఏళ్లుగా ప్రతి సంవత్సరం సుమారు 1,500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 35 వేలకుపైగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. కరపత్రాల పంపిణీ, ర్యాలీల ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్లలో మట్టి వినాయక విగ్రహాలను పూజించి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. 'మట్టి వినాయకుడు-- పర్యావరణానికి రక్షకుడు', 'పర్యావరణాన్ని కాపాడుదాం--మట్టి వినాయకుడిని పూజిద్దాం' అనే నినాదాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ.వెంకట్, రాధాకుమారి, మానస, అరుణ, గీత, జి.సంధ్య, సిహెచ్.సంధ్య, దేవిక, స్వప్న, సరిత, ప్రవళిక, లావణ్య, దివ్యరాణి, సుచిత్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన

- **బీజేపీ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి -- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్**



**వినవంక సెప్టెంబర్ 09( పీపుల్స్ డైరీ) :** చల్లూరు బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.భారతదేశానికి వెన్నెముకలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పిల్లి రవి యాదవ్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని ప్రైవేటీకరించడం వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత దెబ్బతినడంతో పాటు ప్రజలకు అందాల్సిన సేవలు కూడా వ్యాపార ప్రయోజనాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉందని పిల్లి రవి యాదవ్ అన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నుంచి కాపాడి, వాటిపై ప్రజల సొంత హక్కును పునరుద్ధరించే వరకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం -- కార్మికుల హక్కులను పరిరక్షిద్దాం -- ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొడదాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుంపుల సంపత్, ఎండి కమ్రుద్దీన్, ఏ సదయ్య, ఎస్ గట్టయ్య, ఎం లసుమయ్య, కే సమ్మయ్య, ఎన్ శ్రీనివాస్, ఎం సమ్మయ్య, సాల్మన్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ.** అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట యందు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హుజురాబాద్ వాస్తవ్యులు, సామాజికవేత్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఇల్లందకుంట పాఠశాలలో అక్షరాస్యత - సామాజిక అభివృద్ధి అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలలో 8వ తరగతి, 9వ తరగతి మరియు పదవ తరగతి నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనగా పదవ తరగతికి చెందిన మంకు రచన, బి. రాజేష్, వీ. శరణ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. ఎనిమిదవ తరగతికి చెందిన పి. అక్షయ 4వ స్థానం, ఎన్. శృతి ఐదవ స్థానం, 9వ తరగతికి చెందిన టి. సూర్య తేజ ఆరోస్థానం సాధించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు కే. జయప్రకాష్ మరియు సామాజిక కార్యకర్త డాక్టర్ జగదీశ్వర్, పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగినది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ మాట్లాడుతూ గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, డాక్టర్ జగదీశ్వర్ మా పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు విద్యార్థులకు మెరిటోరియల్ స్కాలర్షిప్, ప్రతి సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, గణిత ప్రతిభ పోటీలను, సైన్స్ ప్రతిభ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం, విద్యార్థులను ఉన్నత చదువుల కొరకై ప్రోత్సహించడం జరుగుతుందని తెలియజేశారు.పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు మాట్లాడుతూ గంగిశెట్టి మధురమ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు హుజురాబాద్ వాస్తవ్యులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట పాఠశాలకు ప్రతి సంవత్సరం గణిత ప్రతిభ పోటీలు, సైన్స్ ప్రతిభ పోటీలు, ఇంగ్లీష్ టాలెంట్ టెస్టులు, హ్యాండ్ రైటింగ్ పోటీలు, అలాగే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించిన వారికి మెరిటేరియల్ స్కాలర్షిప్, నగదు పురస్కారం మరియు ఇంగ్లీష్ డిక్షనరీలు ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కొండ సత్యం, జి. అన్నపూర్ణ, కే. శంకర్, జె. రాధికారానీ, ఏ. సురేష్, డి. ఉమాదేవి, ఎం. ఐలయ్య, సిహెచ్. రామకృష్ణ, జి. శైలజ, ఆర్. దేవేందర్, ఎం. స్రవంతి, వనిత, డి. పరమేష్, విశ్వతేజ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- **దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి**
- **తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్**




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ ) :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రజాప్రతినిధి, పోలీసుల సమక్షంలోనే బహిరంగంగా దళిత స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి,దళిత సమాజ ఆత్మగౌరవానికి విరుద్ధమని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దళిత స్పీకర్‌ను అవమానించడం ద్వారా మొత్తం దళిత సమాజాన్ని కించపరిచిన ఎమ్మెల్సీ తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి.పదవికి తగిన నైతిక ప్రమాణాలు పాటించనందున తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి. దళిత సమాజ మనోభావాలను దెబ్బతీసినందుకుగానూ ఆయన తెలంగాణ దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఈ ఘటనలో ఆయనతో కలిసి ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నవీన్ రెడ్డిపై కూడా విచారణ జరిపి చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలు, సమానత్వం మరియు సామాజిక న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందనని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో దళిత ప్రజాప్రతినిధులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపల్లి రాజయ్య, కొయ్యడ రమేష్,గంగారపు రవి,ఎండ్లూరి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బిఆర్ఎస్ నేతల అరెస్టులు.. పిరికిపంది చర్యకాద?

- **ఇదేనా ప్రజాపాలన?**
- **సోమారపురాజయ్య -సైదాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు**



**సైదాపూర్ సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** సైదాపూర్: ఈరోజు జరగనున్న నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఉదయమే పలువురు సర్పంచులను బిఆర్ఎస్ నాయకుల ఇళ్లకు పోలీసులు చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడమేనా? ఇదేనా ప్రజాపాలన? అంటూ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని పేర్కొన్నారు అరెస్ట్ అయిన వారిలో మండల శాఖ అధ్యక్షులు సొమారపు రాజయ్య వెన్నంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపెల్లి అరవింద్ కుమార్ సర్పంచులు తొంట రజినికాంత్ మాచమల్ల శ్రీకాంత్ మొలుగూరి చిరంజీవి ఉపసర్పంచ్ వెంగళ రవి మాజీ సర్పంచ్ లు పైడిమల్ల సుశీల తిరుపతి రెగుల అశోక్ మాజీ ఎంపీటీసీ తొంట ఒదెలు మహిపాల్ సింగ్ పరకాల నారాయణ వేణుగోపాల్ పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# సీతారామ జలాలు సింగరేణి రైతుల పొలాలకు మళ్లాలి

- రైతుల భూములు తీసుకుని కాలువలు నిర్మించి.. నీళ్లు ఇవ్వకపోవడం అన్యాయం
- సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర డిమాండ్



**సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించి రైతుల కష్టాలను తీర్చాలని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన సింగరేణి మండల రైతులకు సాగునీరు అందకపోవడం తీవ్ర అన్యాయమని ఆయన అన్నారు. సీపీఎం సీనియర్ నాయకుడు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ బచ్చల నంద 15వ వర్ధంతి సందర్భంగా పాటిమీద గుంపులో సీపీఎం ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. పార్టీ పాటిమీద గుంపు శాఖ కార్యదర్శి సురభాక సర్వయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో కే. నరేంద్ర మాట్లాడారు. సింగరేణి మండలంలో గిరిజన, గిరిజనేతర పేద రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని నరేంద్ర తెలిపారు. వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడాల్సి రావడంతో ఏటా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, బోర్లు, బావులు మినహా ఈ ప్రాంతంలో రైతులకు శాశ్వత సాగునీటి వనరులు లేకపోవడం దురదృష్టకరమన్నారు.

### భూములు తీసుకున్నారు.. ప్రయోజనం మాత్రం దక్కడం లేదు

సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం సింగరేణి మండలంలోని రైతుల భూములు సేకరిస్తున్నప్పటికీ, ప్రాజెక్టు నీరు మాత్రం స్థానిక రైతుల పొలాలకు అందకపోవడం ఏమిటని నరేంద్ర ప్రశ్నించారు. రైతుల భూములు తీసుకున్నప్పుడు న్యాయమైన పరిహారం, పునరావాస చర్యలు కల్పించడంతో పాటు, ప్రాజెక్టు ద్వారా స్థానిక రైతులకు కూడా సాగునీటి ప్రయోజనం దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండల ప్రజలు, రైతుల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సింగరేణి మండలానికి సాగునీటితో పాటు తాగునీరు అందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### బచ్చల నంద ఆశయాల సాధనకు పోరాటం

కామ్రేడ్ బచ్చల నంద తన జీవితాంతం పేదలు, రైతులు, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన ప్రజా నాయకుడని నరేంద్ర కొనియాడారు. విద్య, వైద్యం, భూమి, ఉపాధి వంటి ప్రజా సమస్యలపై ఆయన సాగించిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడమే కామ్రేడ్ బచ్చల నందకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు, పేదలకు భూమి హక్కులు, ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించే వరకు ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని నరేంద్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చల బుజ్జమ్మ, సురభాక దనమ్మ, బచ్చల వెంకటేశ్వర్లు, బజ్జల వంశీకృష్ణ, బానోతు లాలు, అంగడి వెంకన్న, బచ్చల బాబు తదితరులతో పాటు సీపీఎం నాయకులు, కార్యకర్తలు, బచ్చల నంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి: టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బూరుగు రవి



**రేగొండ సెప్టెంబర్ 8 పీపుల్స్ డైరీ..** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కుల సాధన కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- ఉద్యోగుల హక్కుల సాధన సభ"కు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బూరుగు రవి పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా రేగొండ మండలం కేంద్రంలోని రైతు వేదిక లో గోరి కొత్తపల్లి, ఘనపూర్, రేగొండ మండలాల జేఏసీ భాగస్వామ్య సంఘాల బాధ్యుల సన్నాహక సమావేశంటీజీజేఏసీ కో చైర్మన్ డీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బూరుగు రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

### జేఏసీ ప్రధాన డిమాండ్లు

1-7-2023 నుంచి అమలయ్యేలా రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలి ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు నెలకు రూ. 2,000 కోట్లు కేటాయించి బిల్లులన్నింటినీ పరిష్కరించాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూరా)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిస్ )ను పునరుద్ధరించాలి. (న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం )ను పూర్తి స్థాయిలో, సమర్థవంతంగా అమలు చేసి ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇంకా అమలు కాని మిగిలిన ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. ఈ సందర్భంగా టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, కార్మికుడు, పెన్షనర్ భాగస్వామి కావాలని కోరారు. ఈ సమావేశం లో టీపీ ఎస్ సి ఎఫ్ బాధ్యులు సాంబాశివరావు, తప్సప్ భాద్యులు బి రాంబాబు. టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు. మధుసూదన్, పి ఆర్ టి యు జిల్లా భాద్యులు పోతర్ల సతీష్, టీపీటీఫ్ భాద్యులు ఏ .సాంబయ్య. టి పి యు ఎస్ భాద్యులు శ్రీనివాస్, నాయకులు రఫీ పాషా, వీరేశం, మామిడి సురేష్, వనిత, గుండు రవీందర్, సంతోష్, రవి, శివ ప్రసాద్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ముఖ్య అతిథులు, జేఏసీ నాయకులు "చలో హైదరాబాద్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. "హక్కుల సాధన కోసం ఐక్యంగా కదలాలి -- సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి" అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు దుర్మార్గం

- అరెస్టులు, కేసులు తమకేమీ కొత్త కాదన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..



**చిగురుమామిడి, సెప్టెంబర్ 8(పీపుల్ డైరీ):** చిగురుమామిడి మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్రంగా ఖండించారు. మాజీఎంపీటీసీ కత్తుల రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, ఎస్కే సిరాజ్, శ్యామకూర సంపత్ రెడ్డి తదితరులను హుస్నాబాద్ లో జరిగే నిరసన కార్యక్రమానికి వెళ్తున్నారన్న సందర్భంగా పోలీస్ లు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం నాయకులను అరెస్టులు చేస్తూ, గృహనిర్బంధాలకు పాల్పడుతూ మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఈ అరెస్టులు కేసులు తమకు కొత్తేమ్ కాదని, ప్రజలను వంచిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అధికారంలోకి వస్తే 6గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా ఇప్పటివరకు వాటి ఊసే లేదని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం అక్రమ అరెస్టులు చేయిస్తూ ప్రశ్నించే గొంతుకులను అణచివేయాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తే ప్రజలే ప్రతిపక్షమై తిరగబడతారని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ అరెస్టులు పునరావృ తమైతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.60 కోట్ల మంజూరు

### మంత్రి పొన్నం ప్రభాకర్ పాలాభిషేకం కాంగ్రెస్ నాయకులు



**సైదాపూర్ సెప్టెంబర్ 8 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో సైదాపూర్ హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి 6.60 కోట్ల రూపాయలు పరిపాలన అనుమతులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో సైదాపూర్ మండలంలోని గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రయాణం చేసేందుకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల ప్రయాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే స్థానిక సర్పంచ్ మునిగంటి స్వప్న-సంతోష్ మాట్లాడుతూ చాలా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ చిరకాల స్వప్నం సైదాపూర్ హై లెవెల్ బ్రిడ్జి మంజూరని సైదాపూర్ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి మా సైదాపూర్ మండల ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి గారు, బ్లాక్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాసనసభాపతిపై అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్య

### ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండించిన చెల్పూర్ సర్పంచ్ కస్తూరి



**హుజురాబాద్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** దళితుడైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి అన్నారు. శాసనసభలో కాకుండా రోడ్లపై పోలీసులపై దాడికి ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నందుకు శాసనసభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె విమర్శించారు. ప్రజా సమస్యలపై శాసనసభలో చర్చించాల్సిన బాధ్యతను విస్మరించి చిల్లర రాజకీయాలకు పాల్పడటం సరికాదన్నారు. తాతా మధు వ్యాఖ్యలతో బీఆర్ఎస్‌కు దళితుల పట్ల ఉన్న వైఖరి మరోసారి ప్రజలకు స్పష్టమైందని కస్తూరి అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అహంకార, దొర పోకడలను ప్రజలు 2023 ఎన్నికల్లో తిరస్కరించినప్పటికీ, ఆ పార్టీ నాయకుల తీరు ఇంకా మారలేదని విమర్శించారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ముందుకు వచ్చి శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకునేలా మండలి చైర్మన్‌కు సిఫారసు చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన శాసనసభలో గందరగోళం సృష్టించకుండా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఇకనైనా రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత వ్యాఖ్యలకు స్వస్తి పలికి ప్రజలకు క్షమాపణ చెప్పాలని చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి డిమాండ్ చేశారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ దరఖాస్తూ తప్పనిసరి

### ముల్కనూర్ ఎస్సై రాజు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ ) :** రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని ప్రతి ఒక్క గణేష్ మండప నిర్వాహకులు విధిగా ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ రాజు తెలిపారు. ఈ సంవత్సరం ఉత్సవాల అనుమతికి సంబంధించి తెలంగాణ పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్ని నిర్వాహకులు ఉపయోగించుకోవాలని సూచించారు. గత సంవత్సరం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న మండపాల నిర్వాహకులు, తమ ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ లేదా గత సంవత్సరపు రెఫరెన్స్ ఐడీ నమోదు చేసి సెర్చ్ చేస్తే, పాత సమాచారం అంతా అప్లికేషన్‌లో స్వయంచాలకంగా ఫిల్ అవుతుందన్నారు. ఆ తర్వాత, ఈ సంవత్సరం ప్రతిష్ఠించే విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, సమయం, ఉపయోగించే వాహనం ఇతర పూర్తి వివరాలను అందులో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. భద్రతా దృష్ట్యా ప్రతి గణేష్ మండపంలో విధిగా కనీసం ఒక సీసీ కెమెరాను ఏర్పాటు చేయాలి. మండపాల వద్ద మద్యం సేవించడం పూర్తిగా నిషేధం. ఉత్సవాలను మద్యపాన రహితంగా జరుపుకోవాలి. ప్రకృతికి, పర్యావరణానికి విఘాతం కలగకుండా పర్యావరణ హితంగా పూజలు నిర్వహించాలి. ఉత్సవాల్లో డి.జె ల వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగింది. నిబంధనలు పాటించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఈ 2026 గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని పోలీస్ శాఖ తరపున ప్రజలకు, నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గాదేపాడులో ఎస్ఐఆర్‌కు భారీ స్పందన

### ఓటర్ల జాబితాలో తప్పులున్న 260 మందికి నోటీసులు



**సింగరేణి (కారేపల్లి), సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** గాదేపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు మంగళవారం మంచి స్పందన లభించింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓటర్ల జాబితాలో పేర్లు, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లు గుర్తించిన 260 మంది ఓటర్లకు జీపీ ఓ శ్రీనివాస్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న వారిలో 130 మంది ఓటర్లు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి హాజరై తమ ధ్రువీకరణ పత్రాలను సమర్పించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫొటోలను సేకరించారు. మిగిలిన ఓటర్లకు సర్పంచ్ విజ్ఞప్తి చేస్తూ..ఇంకా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన మిగిలిన ఓటర్లు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ఎస్ఐఆర్ కార్యక్రమానికి హాజరై పత్రాలను అందజేయాలని సర్పంచ్ కోరారు. ఓటర్లకు సమాచారం చేరేలా గ్రామంలో మైక్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు, వివరాలు సక్రమంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ సూచించారు. అధికారులు కోరిన అవసరమైన పత్రాలను సమర్పించి ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా పీఆర్ఏఈ రాజశేఖర్ పాల్గొనగా, జీపీ ఓ శ్రీనివాస్, కోమట్లగూడెం పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, గ్రామ పెద్దలు, ఓటర్లు పాల్గొన్నారు.


# సహనం కోల్పోతున్న బిఆర్ఎస్ నాయకులు

### జిల్లా కార్యదర్శి వావిలాల సత్యనారాయణ



**వీణవంక సెప్టెంబర్ 09( పీపుల్స్ డైరీ ) :** మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన వావిలాల సత్యనారాయణ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను నోటి దురుసుతో తీవ్ర పదజాలంతో అహంకార పూరితంగా దూషించిన తాత మధును సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన నాటి నుండి నాయకులు సహనం కోల్పోయి ఇష్టారీతిన మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీ వారికి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ మీటింగ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రెండున్నర ఏళ్ల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ పగటి కలలు కనడం ఆపి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలన్నారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారులను బెదిరిస్తూ కాలయాపన చేస్తున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు చూపిస్తున్న ఆదరణకి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణలో తిరుగులేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలోని దూసుకెళ్తుందని వారు అన్నారు.

# నర్సింగరావుకు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ



**సైదాపూర్ సెప్టెంబర్ 8 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్: గర్రెపల్లి గ్రామానికి చెందిన దోకిడి నర్సింగరావు మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట్రాజ్యం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. నర్సింగరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింగరావు కుమారులు దోకిడి తిరుపతి, రాజేశ్వరరావును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, నర్సింగరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## TGEJAC మహాధర్నా ను విజయవంతం చేయండి

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగరాంబాబు**



**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 8(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం TGEJAC ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న తేదీన మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ ఎల్. బి. స్టేడియంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. PRC అమలు. పెండింగ్ డిఏల విడుదల CPS రద్దు పెన్షన్ సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయ ఉద్యోగుల, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, మరియు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ విజయానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఈ మహా ధర్నా ద్వారా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు. అందరూ ఐక్యంగా పాల్గొని చారిత్రాత్మక విజయవంతం చేయాలని జోగ రాంబాబు విజ్ఞప్తి చేశారు.

## దళితులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పొన్నాల శివాజీ**



**హుజురాబాద్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** దళితుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పొన్నాల శివాజీ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దేశంలోనే తొలిసారిగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. దళితుల సంక్షేమంపై మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, రాష్ట్రంలోని దళితులకు దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి విడతగా అందించిన దళిత బంధుతో పాటు రెండో విడతను కూడా అమలు చేసి దళితుల పట్ల తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించుకోవాలని అన్నారు. అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్న దళిత నాయకుడిని అవమానిస్తున్నారని ఆరోపిస్తూ మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, ముందుగా దళితుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజమైన అభిమానం ఉంటే రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని పొన్నాల శివాజీ డిమాండ్ చేశారు.


## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి

**మండల అధ్యక్షుడు వాసవి శ్రీకాంత్**



**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 8(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ పిలుపు మేరకు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఆళ్ళపల్లి మండల, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి మర్కోడు బొడ్రాయి సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన అసెంబ్లీ వ్యవస్థలో స్పీకర్ పదవికి అత్యంత గౌరవం ఉందని, అటువంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానిం చడమేనని అన్నారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, రాజ్యాంగబద్ధ పదవుల గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని సూచించారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని తాతా మధు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్సీ పదవి నుంచి తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

## ఆలయ అభివృద్ధికి రూ.10 వేల విరాళం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ ):** మండలంలోని రామనగర్ గ్రామపంచాయతీ పరిధి మంగళపల్లి లోని అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు చేయూతనిస్తు న్నారు. మంగళవారం శ్రీ వడ్లకొండ ఐలయ్య (చిట్టి) ఆలయ అభివృద్ధి కోసం రూ.10 వేల విరాళాన్ని అందజేశారు.గ్రామ సర్పంచ్ డప్పు శ్రీనివాస్, ఉప సర్పంచ్ భుక్య తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ నూనె రవీందర్ సమక్షంలో విరాళాన్ని అందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ఐలయ్యకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు.

# చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయండి

**టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ పిలుపు**



**హుజురాబాద్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** టీజీ ఈ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో టాప్రా హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడు భారత ప్రభాకర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూలై 2023 నుంచి నూతన పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదల, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు, పెన్షనర్ల పెండింగ్ బిల్లుల మంజూరు, నూతన ఈహెచ్ఎస్ విధానం అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం టీజీ ఈ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, పెన్షనర్ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.గత నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీజీ ఈ జేఏసీ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో జరగనున్న మహా ధర్నాకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో టాప్రా హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, టీ. కనుకయ్య, బి. వెంకటయ్య, డి. హరికిషన్, ఎం. మొగిలయ్య, సీహెచ్. మల్లారెడ్డి, జి. సాంబయ్య, జి. బుచ్చిరాజం, శబ్ద ప్రకాష్, రవీందర్ రెడ్డి, జి. గంగయ్య, జి. స్వామిరెడ్డి, యు. రాజేశం, ఎన్. రాజిరెడ్డి, సీహెచ్. సమ్మిరెడ్డి, సురేష్ బాబు, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు



**చిగురుమామిడి,సెప్టెంబర్ 8(పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్రమంతటా అధునాతమైన విద్య అందిచిలే పేద పిల్లలకు భవిషత్తు కొరకై 1వ. తరగతి నుండి .12 వ.తరగతి వరకు ఒకే దగ్గర విద్య అందించేలా నిర్వహిస్తున్న ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీజీపీఎస్) ' మన గౌరవ బీసీ,రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 9,62,00000 రూపాయల మంజూరు చేసి చిగురుమామిడి మండల కేంద్రంలో స్థాపించబోతున ందుకు 17 గ్రామాల ప్రజలు విద్యార్థులు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. హుస్నాబాద్ ఏఎంసి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ ,గ్రామ సర్పంచ్ ఆకావరం భవాని శివప్రసాద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ కుత్బొద్దీన్,డీసీసీ కార్యదర్శులు సంబారి బాబు ,బడుకొలు దేవందర్ రెడ్డి , చిటుమళ్ళ రవీందర్ ,జిల్లా నాయకులు వంగర మల్లేశం , గోకురి మురారి రెడ్డి , షోశల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్ మండల సీనియర్ నాయకులు పుల లచ్చిరెడ్డి పోలు శ్రీనివాస్ , పచ్చిమట్ల జగన్ , ఒంటల రాజిరెడ్డి ,భగవాన్ ప్రసాద్, బొమ్మగాని వేంకటేశ్వర్ గౌడ్ , గ్రామ అధ్యక్షులు. వడియల సుధాకర్ రెడ్డి , కునా బాలయ్య వడియాల సంతోష్ రెడ్డి, శివంజనేయులు, గుడిసె అర్జున్ ,దంతనోజు కిషోర్ , కవ్వంపెల్లి సంజీవ్ సత్యనారయణ రెడ్డి ,దోమ తిరుపతి రెడ్డి,నరసింహ రెడ్డి, బలా కృష్ణచారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు విద్యార్థులు పాల్గోన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండించిన ఎమ్మార్పీఎస్




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ ):** రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ స్పీకర్ పదవికి ప్రత్యేకమైన గౌరవం, హోదా ఉంటాయని పేర్కొన్నారు. స్పీకర్‌పై వ్యక్తిగతంగా, అసభ్యకరమైన పదజాలంతో విమర్శలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ప్రశాంత్ అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరైన పద్ధతి కాదన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌కుమార్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలు దళిత సమాజాన్ని కూడా బాధించేలా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సామాజికంగా ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని, నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవడంతో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వేల్పుల ప్రశాంత్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారిపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా రాజకీయ నాయకులు సంయమనం పాటించాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పదవుల గౌరవాన్ని కాపాడటంతో పాటు సామాజిక సామరస్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రశాంత్ పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా?...వొడితల ప్రణవ్

- **హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి రాజకీయ జీవితానికి పాడే కట్టే రోజు ముందుంది..**
- **స్పీకర్ పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.**
- **మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..**
- **దళితులంటే బీఆర్ఎస్,కౌశిక్ రెడ్డి కి చిన్న చూపు..**
- **కొండంగల్ లో కాదు హుజురాబాద్ లో రాజీనామా చేసి..దమ్ముంటే గెలువు.**
- **50 కోట్లు కాదు ఒక్కరూపాయి కూడా దళిత బంధు అకౌంట్ లో కెళ్ళి నిధులు వెనక్కిపోలేదు..**
- **కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్.స్వీకరణకు సిద్ధమా?**



అసెంబ్లీలో స్పీకర్ కన్నీరు పెట్టడం బాధ కలిగించింది. అసెంబ్లీ అంటే దేవాలయమని అలాంటి దేవాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు చేసిన ప్రవర్తన సిగ్గుచేటని,దళితులంటే బీఆర్ఎస్ పార్టీకి,కౌశిక్ రెడ్డికి ప్రేమ లేదని,ఎన్నికల ముందు వారి ఓట్ల కోసం కపటప్రేమ చూపెడుతూ వారి సంక్షేమాన్ని అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దళిత స్పీకర్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో తాతా మధు వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసి,ఆయన దిష్టి బొమ్మ దగ్ధంచేశారు..స్పీకర్ పై చేసిన వ్యాఖ్యల్లో బిఆర్ఎస్ నాయకులు సీనియర్లు అని చెప్పుకునే నాయకులు, మంత్రులుగా చేసిన వారు ఈ చర్యను ఏ విధంగా సమర్థించుకుంటారో వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు.మహిళల పట్ల గౌరవం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోల్చుకునే స్థాయి కౌశిక్ రెడ్డిది కాదని,ఇప్పటికే ఆయన ప్రవర్తన చూసి హుజురాబాద్ ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దళిత బంధు ఆపి, వారి కళ్ళల్లో కన్నీళ్ళు నింపిన వ్యక్తి కౌశిక్ రెడ్డి**

దళిత బంధు పథకం లబ్ధిదారులకు అందకుండా అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని,రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,వారికి నిధులు ఇవ్వకుండా ఎన్నికల్లో తమకు ఓటు వేస్తేనే పథకం అందుతుందని ఓట్ల కోసం వారిని వాడుకున్నారని,దళిత బంధు పథకం ఆపి దళితుల కళ్ళల్లో కన్నీళ్ళు నింపిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి నిధులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రులను కోరితే మా కోరిక మేరకు నిధుల విడుదలకు ఫ్రీజింగ్ ఎత్తి వేశామని మిగతావి కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తామని దళితులకు భరోసా కల్పించారు.సోషల్ మీడియాలో రీల్స్ కోసం మాత్రమే చూస్తాడు తప్ప నిజంగా ప్రజల బాగోగుల మీద చిత్త శుద్ధి లేదని అన్నారు.లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని దళిత బంధు నిధులు వారి అకౌంట్ లేనే ఉన్నాయని,కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదని అన్నారు.

**మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించామని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ చుట్టే తమ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని స్పీకర్ ను తిట్టినా వెంటనే ఘటనకు సంబంధించి విచారణకు ఆదేశించారని,దళిత స్పీకర్ పై వ్యక్తిగత దూషణకు సంబంధించి బిఆర్ఎస్ ఎలాంటి చర్యలు లేవని ఇదేనా బిఆర్ఎస్ సంస్కారం అని ప్రశ్నించారు.మంత్రి వర్గంలో మంత్రి పదవులు ఇవ్వకుండా వారు ఉంటే ప్రభుత్వం ఏర్పడగానే వారికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించామని అన్నారు.

**1000 రోజుల్లో ప్రతి గడపకు సంక్షేమాన్ని అందజేశాం**

గడిచిన 1000 రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి గడపకు సంక్షేమాన్ని అందజేశామని,ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత బస్ అందజేశమనీ,సన్నబియ్యం,నియోజవర్గంలో 18 వేల నూతన రేషన్ కార్డులు,23 వేల నెంబర్ ఆడిషన్స్ రేషన్ కార్డులు అందజేశామని,ఇందిరమ్మ ఇళ్లతో నియోజకవర్గంలో 3500 ఇళ్లు ఇచ్చామని,31,158 వేల రైతులకు 243 కోట్లతో 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు.రైతు భరోసా ద్వారా 73 వేల రైతులకు 71 కోట్ల నిధులు హుజురాబాద్,రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్లు అందజేశామని పగ అన్నారు.అనేక సంక్షేమ పథాలకు ప్రజలు చెరవేషామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన అభివృద్ధే లక్ష్యం

## నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి - జిడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న



**మట్టెవాడ, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించా రు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో పూర్తయిన అభివృద్ధి పనులను, బిల్లుల చెల్లింపుల నిమిత్తం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతి పరిశీలించి అధికారుల కు పలు సూచనలు చేశారు. ముందుగా 49వ డివిజన్‌లోని రెవెన్యూ కాలనీ, ప్రకాశరెడ్డి పేట ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువలను పరిశీలించారు. అనంతరం 22వ డివిజన్‌లోని పోచమ్మ మైదాన్, 21వ డివిజన్ ఎల్బీనగర్, 36వ డివిజన్‌లోని చింతల్, 38వ డివిజ న్ లోని ఖిలావరంగల్ ప్రాంతాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి పైప్‌లైన్‌ల నిర్మాణ పనుల నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. పోచమ్మ మైదాన్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను కూడా పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడ దని, పనుల పూర్తికి ముందు అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాల ని కమిషనర్ సూచించారు. ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. కమిషనర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సంతోష్ బాబు, డీఈలు, ఏఈలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ మైసమ్మ దేవతలను దర్శించుకున్న గ్రంధాలయ సంస్థ చైర్మన్

**మట్టెవాడ, సెప్టెంబర్ 08 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ భగత్ సింగ్ నగర్ లోని పోచమ్మ, మైసమ్మ దేవాలయంలో దేవతలను వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రింద వెలిసిన పోచమ్మ మైసమ్మ దేవతలకు మొక్కులు సమర్పించుకొని ఈ ప్రాంత ప్రజలు అందరూ చల్లగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షురాలు జంగం రజిత, వెంగళదాసు రాజమణి, మస్న ధనలక్ష్మి, బంక రాధ, కాంగ్రెస్ నాయకులు జంగం ప్రభాకర్, గూడ గోవర్ధన్ ఆకోజు జగన్నాథచారి, సమ్మయ్య, దౌడు నాగరాజ్, గూడ శారద, ఆలయ సభ్యులు భారతమ్మ, శోభారాణి, కనకలక్ష్మి, లక్ష్మి దేవి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో సర్ ఓటర్ల విచారణ



**నల్లబెల్లి, సెప్టెంబర్ 08 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల విచారణ నిర్వహించినట్లు తహసీల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు. 2002 నాటి ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసిన సందర్భంలో కొండాపూర్ గ్రామానికి చెందిన 147 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తగిన ఆధారాలతో (డాక్యుమెంట్లతో) విచారణకు హాజరైనట్లు వెల్లడించారు. విచారణలో పాల్గొన్న ఓటర్లతో తహసీల్దార్ ఫొటో దిగి, బి.ఎల్.ఓ లాగిన్ ద్వారా వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... మండలంలోని ఓటర్లందరూ తమకు అందిన సర్ నోటీసులకు సంబంధించి బూత్ లెవెల్ అధికారి సూచనల ప్రకారం తగిన ఆధారాలు జతపరచి, విచారణలో పాల్గొని ఓటర్ల జాబితా లో తమ ఓటును భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, మండల గిర్దావర్ సంపత్, గ్రామ పాలనాధికారి గోవర్ధన్, బూత్ లెవెల్ అధికారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వే పారదర్శకంగా, పక్కాగా సాగాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**కేసముద్రం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని చెరువుముందు తండాలో కొనసాగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందాలు నిర్వహిస్తున్న రోవర్ల వినియోగం, హద్దుల గుర్తింపు, డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియను ఆమె నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దు వివాదాలకు తావులేకుండా భూ యజమానుల సమక్షంలోనే ఖచ్చితమైన కొలతలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక



పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ రికార్డులను పక్కాగా, పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, సర్వేయర్లు, జీపీఓ నర్మద, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ అధ్యక్షులు సతీష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎర్రబెల్లి



**మట్టెవాడ, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** భారతీయ జనతా పార్టీ 27వ డివిజన్ 151వ బూత్ అధ్యక్షులు గొల్లన సతీష్ మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నివాళులు అర్పించారు. అనంతరం సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహాయం అందించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సతీష్ సేవలు చిరస్మరణీయమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రదీప్ రావు ప్రార్థించారు. ఎర్రబెల్లితో పాటు బిజెపి సీనియర్ నాయకులు కనుకుంట్ల రంజిత్, డివిజన్ అధ్యక్షులు తమ్మిశెట్టి క్రాంతి, నాయకులు మాచర్ల దీనదయాల్, బొడ్డు రాకేష్, సూర శీను, మార్గం జనార్ధన్, బొంత సంతు, కాంద్రతి శీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా జన్మదిన వేడుకలు



**ఆత్మకూర్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను దామెర మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) మాట్లాడుతూ.. దామెర మండలం ఏర్పాటులో చల్లా ధర్మారెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. మండల ఏర్పాటుకు కృషి చేసిన ఆయనకు దామెర ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, సమన్వయ కమిటీ సభ్యులు పోలెం కృపాకర్‌రెడ్డి, దామెరుప్పుల శంకర్, పున్నం సంపత్, నేరెళ్ల కమలాకర్, మండల యువజన అధ్యక్షుడు పెంచాల రాజేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దుబాసి నవీన్, సర్పంచ్‌లు గరిగే కల్పన--కృష్ణమూర్తి, కేతిపెల్లి శ్రీధర్‌రెడ్డి, దాడి వసంత--రమేష్, వడ్డెపెల్లి చందు, తోట రజిత--శ్రీనివాస్, పెండ్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడిని నియమించాలి

### జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక వినతి



**నల్లబెల్లి:సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న గణిత శాస్త్ర ఉపాధ్యాయ పోస్టును వెంటనే డిప్యూటేషన్‌పై భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక నాయకులు సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా విజ్ఞాపన పత్రం పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ.. రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా సేవలందించిన రామకృష్ణ సూరి ఆగస్టు 31న ఉద్యోగ విరమణ పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో పదో తరగతి అభ్యసిస్తున్న 14 మంది విద్యార్థులు, రాబోయే బోర్డ్ పరీక్షల నేపథ్యంలో గణిత ఉపాధ్యాయుడు లేక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వేరే పాఠశాల నుండి డిప్యూటేషన్‌పై గణిత ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్పీఎం అనిల్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఫోన్ ఎత్తలేదని మనస్తాపంతో వివాహిత మృతి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామానికి చెందిన అఖిల (20)కు రెండేళ్ల క్రితం మహబూబాబాద్ కు చెందిన బాణోత్ హుస్సేన్ తో వివాహం జరిగింది. వారికి ఒక పాప ఉంది. పుట్టింటికి వెళ్లిన అఖిల ఈ నెల 2న భర్తకు వీడియో కాల్ చేయగా స్పందన రాలేదని మనస్తాపానికి గురై, తిరిగి మహబూబాబాద్‌లోని అత్తగారింటికి వచ్చిన తర్వాత ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చల్లా ధర్మారెడ్డిపై అభిమానం చాటిన అభిషేక్





**గీసుకొండ, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఎల్కుర్తి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ గీసుకొండ మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఐలోని అభిషేక్ తన అభిమానాన్ని వినూత్నంగా, ఆత్మీయంగా చాటుకున్నారు. తన నాయకుడి పట్ల ఉన్న అపరిమితమైన అభిమానంతో అభిషేక్ స్వయంగా తన రక్తంతో చల్లా ధర్మారెడ్డి చిత్రాన్ని గీసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయం తెలియడంతో బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు అభిషేక్ చూపిన అభిమానాన్ని, నాయకుడి పట్ల ఉన్న కమిట్‌మెంట్‌ను విశేషంగా కొనియాడారు. ఈసందర్భంగా పలువురు నాయకులు ఐలోని అభిషేక్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డికి ఉన్న ప్రజాదరణకు, కార్యకర్తల ప్రేమాభిమానాలకు ఈఘటనే ఒక ఉదాహరణ అని పార్టీ నేతలు పేర్కొన్నారు.

## పోలీసులపై వెల్లువెత్తుతున్న ఆగ్రహ జ్వాలలు




**నర్సంపేట, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** అసెంబ్లీ ఎదుట మాజీ మంత్రి శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ నర్సంపేట పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్లో బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నల్ల దుస్తులతో నిరసన తెలిపినప్పుడు అది ప్రజాస్వామ్య హక్కు అయితే,తెలంగాణలో ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ నాయకులు నల్లచొక్కా ధరించి నిరసన తెలిపితే ఎందుకు అడ్డుకోవాలి.నల్ల చీర ఒక రంగు మాత్రమే కాదు అది నిరసనకు ప్రతీక.ప్రశ్నించే గొంతులను అడ్డుకోవడం కాదు... వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దౌర్జన్యానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మాజీ రాష్ట్ర రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,బిఆర్ ఎస్ డివిజన్ నాయకులు,డాక్టర్ లెక్కల విద్యా సాగర్, రెడ్డి,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు,కౌన్సిలర్లు రాయిడి కీర్తి,దుమ్మటి రమ్య,శివరాత్రి స్వామి,మండల శ్రీదేవి,భూస శిరీష,మాజీ కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాగిశెట్టి ప్రసాద్,బండి ప్రవీణ్,మహిళ పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ,మహిళ నాయకురాలు విజయ, రాణి స్వరూప,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయుడి దుష్యంత్ రెడ్డి,నాయకులు నాగిరెడ్డి,ప్రవీణ్,కుమారస్వామి,సాలయ్య,మంద ప్రసాద్,రాంప్రసాద్ గంగిడి సాంబ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బోడ దిలీప్ కుమార్‌ని కోల్పోవడం ఎంతో బాధాకరం

### ఎన్‌పిఆర్‌డి ఇండియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డరాజు



**దుగ్గొండి, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** ఎన్‌పిఆర్‌డి ఇండియా దుగ్గొండి మండల్ ఉపాధ్యక్షులు బోడ దిలీప్ కుమార్ దుగ్గొండి మండలంలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహించి, దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన నిబద్ధత కలిగిన నాయకులు. ఆయన మృతి దుగ్గొండి మండలంలో ఎన్‌పిఆర్‌డి ఇండియా సంఘానికి, దివ్యాంగుల ఉద్యమానికి తీరని లోటని ఎన్‌పిఆర్‌డి ఇండియా వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు అన్నారు. నిబద్ధత, సేవాభావానికి బోడ దిలీప్ కుమార్ నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో బోడ దిలీప్ భౌతికకాయానికి ఎన్ పీ ఆర్డీ ఇండియా వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు, దుగ్గొండి మండల అధ్యక్షులు చింత కుమారస్వామి కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ తో తమకు ఉన్న దాదాపు 10 సంవత్సరాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అడ్డ రాజు భావోద్వేగానికి లోనయ్యారు. దివ్యాంగుల హక్కుల కోసం పోరాడిన యోధుడికి జోహార్లు. బోడ దిలీప్ కుమార్ కి ఘన నివాళులు.

## అసెంబ్లీ సమావేశంలో ఎస్ఎఫ్‌సి నిధులపై చర్చించాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** అసెంబ్లీ సమావేశంలో గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఎస్ఎఫ్‌సి నిధులు, గ్రామపంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న ఇతర నిధుల విడుదలపై ప్రభుత్వం చర్చించి, వెంటనే నిధులు విడుదల చేయాలని మాజీ సర్పంచులకు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడెం విద్యాసాగర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలకు సకాలంలో ఎస్ ఎఫ్ సి నిధులు విడుదల కాకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాల నిర్వహణ తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని ఆయన అన్నారు. ఇప్పటికే చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ప్రస్తుత, మాజీ సర్పంచులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం గ్రామపంచాయతీల సమస్యలను ప్రధానంగా చర్చించి, ఎస్ఎఫ్‌సి నిధులతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని నిధులను వెంటనే విడుదల చేసేలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని విద్యాసాగర్ కోరారు. గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తే ఇకపై చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిధుల విడుదలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలోని మాజీ సర్పంచులం అందరం అసెంబ్లీ ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని విద్యాసాగర్ స్పష్టం చేశారు. గ్రామపంచాయతీల హక్కుల కోసం తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## ప్రమాదకరంగా మారిన మోరీ నిర్మాణం

**కేసముద్రం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మండలం అర్పణపల్లి కిష్టాపురం ప్రధాన రోడ్డులో నూతనంగా నిర్మించిన మోరీలు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి. మోరీల నిర్మాణం పూర్తయిన తర్వాత పైకి పొడుచుకు వచ్చిన ఇనుప రాడ్లను కట్ చేయకుండా అలాగే వదిలేశారు. రోడ్డు పక్కనే ఎటువంటి రక్షణ గోడ లేకపోవడంతో రాత్రి వేళలో వర్షం సమయంలో ఆ దారిలో వెళ్లే ద్విచక్ర వాహనదారులు పాదచారులు ప్రమాదవశాత్తు పడితే రాడ్లకు గుచ్చుకునే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత



గుత్తేదారు, అధికారులు వెంటనే స్పందించి పైకి ఉన్న రాడ్లను కట్ చేసి, మోరీ చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బాలికల భవిష్యత్తుకు పౌష్టికాహారం కీలకం

## అంగన్వాడీ కేంద్రంలో న్యూట్రిషన్‌పై గర్భిణీ, బాలింతలకు అవగాహన





**భూపాలపల్లి, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారిణి సూచనలతో, సూపర్‌వైజర్ సునీత వీణ ఆధ్వర్యంలో డిహెచ్ఈడబ్ల్యూ ద్వారా బాలికలు, మహిళలు మరియు చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సునీత మహిళలు, బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు చిన్ననాటి నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కిశోర బాలికల కోసం ప్రభుత్వం ఇస్తున్న చిక్కిల గురించి వివరించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ... సఖి సేవల గురించి, 181 హెల్ప్ లైన్ నెంబర్ గురించి, మహిళలకు ప్రభుత్వం అందించే సేవల గురించి, వరకట్న, గృహహింస, బాధిత మహిళల కోసం 24లో7 సఖి సేవలు అందిస్తుందని 5 రోజుల పాటు ఉచితంగా సఖి లో వైద్య,న్యాయ తెలిపారు. 1098, 14567, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ కో ఆర్డినేటర్ క్రిష్ణ, జెండర్ స్పెషలిస్టు మమత, అంగన్‌వాడీ టీచర్లు, స్వర్ణలత, సరిత, రజితలు గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు, బాలికలు పాల్గొన్నారు.



## లక్ష్మారెడ్డి పల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**గణపురం, సెప్టెంబర్ 08 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఇంచార్జ్ ఎంపీడీవో బి. శ్రీకాంత్, సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ కార్డులను రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, రేషన్ డీలర్ తులసి, వార్డ్ మెంబర్లు గోపి, శరత్ బాబు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో చల్లా జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, సావురే రాజేశ్వరరావు, బొల్లబోయిన రవియాదవ్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో పీహెచ్.డీ సాధించిన డాక్టర్ చీర శ్రీనివాస్



**కేసముద్రం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్.డీ పట్టా పొందాడు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్.డీ సాధించిన తొలి, ఏకైక వ్యక్తిగా అర్పణపల్లి చరిత్రలో నిలిచాడు. ఎన్నో సంవత్సరాల కృషి, పట్టుదలతో ఈ ఘనత సాధించాడు. ఇతని విజయం కుటుంబానికే కాకుండా యావత్ అర్పణపల్లి గ్రామానికే గర్వకారణం. ఇతని విజయం రాబోయే తరాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా గ్రామస్తులు, బంధుమిత్రులు, యువత డాక్టర్ శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఎమ్మెల్యేలను అడ్డుకోవడం సరికాదు



### డాక్టర్ హరి రమాదేవి

**మట్టెవాడ, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ శాసనసభలో అడగడానికి వెళ్తున్న శాసనసభ్యులను మహిళా శాసనసభ్యులను గాయపరిచి అవమాన పరచడం సరైన విధానం కాదని రాష్ట్ర సరోగసీ బోర్డు మెంబర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి అన్నారు. మంగళవారం 40వ డివిజన్లోని చెట్లోళ్లగడ్డ వద్ద మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన జరిగిన ధర్నాలో హరి రమాదేవి మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు పరచకుండా అడిగేవారిని అడగకుండా నిర్బంధం విధిస్తూ పోలీసులు అరెస్టులు చేయిస్తున్నారని ఆమె విమర్శించారు. మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సాధ్యం కానీ హామీలు ప్రకటించి 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు పరచకపోవడం వలన ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ పాలన ఎప్పుడు పోతుందోనని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రవి హెచ్చరించారు. బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మసూద్, మాజీ డిప్యూటీ మేయర్ రిజ్వానా ప్రసంగించారు. ధర్నాలో రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, మర్రి శ్రీనివాస్, పోలేపాక రాజన్ బాబు, మరుపల్ల గౌతం, దేవానంద్, గోనె మధు, కర్ణ, అస్మా, మానస, అరుణ, చిన్న సునీత, ప్రియాంక, మంజుల, రవి, రాజనర్సు, సదానందం, క్యాతం రాజేందర్ పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరికి పునర్జన్మ

### నల్లబెల్లిలో సిరివెన్నెల కుటుంబానికి ఘన సన్మానం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** ఆమె ఈ లోకాన్ని వీడినా.. తన కన్నులతో మరో ఇద్దరి జీవితాల్లో నూతన కాంతులు నింపింది. మరణానంతరం నేత్రదానం చేసి సమాజానికి గొప్ప ఆదర్శంగా నిలిచారు పిట్టల సిరివెన్నెల. ఈ మహత్తర కార్యానికి గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్) ద్వారా "కృతజ్ఞతా ప్రశంసా పత్రం" అందజేయబడింది. సిరివెన్నెల సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నల్లబెల్లిలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. పుట్టెడు దుఃఖంలోనూ తోటివారికి చూపునివ్వాలనే ఉదారత చూపిన సిరివెన్నెల కుటుంబ సభ్యులు పిట్టల రజిత, రమేష్‌లను ఈ సందర్భంగా సభలో ఘనంగా సన్మానించి వారి మానవతా దృక్పథాన్ని అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఎం. సాయి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. మరణానంతరం నేత్రదానం ద్వారా ఇతరులకు చూపునివ్వడం అత్యున్నతమైన మానవతా సేవ అని కొనియాడారు.కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చల్ల గురువుల చలపతి (దళపతి), హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కె. శంకరరావు, వరంగల్ జిల్లా కార్యదర్శి గోవింద్ కుమారస్వామి, డాక్టర్ గాల శ్రీనివాస్, ఆకుల సుభాష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి రైతుల సాగునీటి సమస్యపైస్పందించి మంత్రి దనసరి సీతక్క చొరవతో సాగునీరు విడుదల చేయించినందున మంగళవారం మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సహకారంతో రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించామని అన్నారు. గత పది రోజులుగా రంగాపురం, శ్రీరాంపతి, నరసింహుల కాలువ, కోట కాలువ పరిధిలోని రైతులు పంటలకు నీరు సాగునీరు విడుదల చేయడం జరిగింది అన్నారు. స్పందించిన సీతక్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నీటిని విడుదల చేయించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాల నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు కనతల నాగేందర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చింత క్రాంతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భైరి అభిలాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగమణి - అనిల్ యాదవ్, కాడబోయిన రవి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య రాజు గార్లతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## మేమూ ఇసుక కూలీలమే ... మాకూ పని కల్పించండి



### రోడ్డుపై బైటయించి నిరసన తెలిపిన మహిళా కూలీలు

**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చలివాగులో మీము ఇసుక కూలీలమే పని చేస్తాం. మాకూ ఇసుక పని కల్పించండి అంటూ మహిళా కూలీలు ఆందోళన చేస్తూ మంగళవారం రోడ్డుపై టెంట్ వేసి బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణంకు కావలసిన ఇసుకను కొనుగోలు చేసి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు అవసరమైన ఇసుకను మొగుళ్ళపల్లి మండలం లో పోతుగల్లు గ్రామంలోని చలివాగు నుండి ఇసుక కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా వాహనాలలో ఇసుకని నింపేందుకు కూలీల మధ్య విభేదాలు తలెత్తడంతో సమస్యకు దారి తీసింది. పోతుగల్ గ్రామానికి చెందిన కొందరు కూలీలు గత కొంత కాలం నుండి చలివాగులో ఇసుక కూలీలుగా పనిచేస్తున్నారు. మరికొందరు కూలీలు వారం రోజుల క్రితం ఇసుక పోసేందుకు చలివాగులోకి వెళ్ళగా వాహనాలలో ఇసుకపోయకుండా అడ్డుకున్నారు. దీనితో ఇసుక పనికి వెళ్లిన మహిళ కుళిలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. కూలీలు మాట్లాడుతూ. పొట్ట కూటికోసం పనికి వెళ్తే పనిచేయకుండా అడ్డుకుంటారా..? పనిచేసుకుంటే పూటగడిసే మాలాంటి కూలీల కడుపు నిండేది ఎట్లా.. తినడానికి తిండి లేక పస్తులుండాలా. ఇసుక పని చేస్తామంటే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని మహిళా కూలీలు రోడ్డుపై టెంటు వేసి నిరసన దీక్ష చేపట్టారు. దీనితో ఇసుక రవాణా వాహనాలను నిలిపివేశారు. సమస్యను తెలుసుకున్న మొగుళ్ళపల్లి ఎస్సై ముప్పు సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని మహిళా కూలీలతో మాట్లాడుతూ. మీ సమస్యను సర్పంచ్, పాలకవర్గం సమక్షంలో. గ్రామ పంచాయతీ లో గ్రామసభ ద్వారా కూలీలందరూ కలిసి కమిటీగా ఏర్పడి వివాదాలకు తావు లేకుండా సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని ఎస్సై సురేష్ సున్నితంగా కూలీలకు తెలియజేసి దీక్ష విరమింపజేశారు. స్థానిక సర్పంచ్ ఎలిగేటి తిరుపతి మాట్లాడుతూ. ఇసుక కూలీల సమస్యకు వర్గ విభేదాలు కారణమని ఇసుక పనికి వెళ్లే కూలీలు అందరూ ఐక్యంగా ఉండి. పనులు చేసుకుంటే సమస్య వచ్చేది కాదని. సమస్య పునరావృతం కాకుండా బుధవారం గ్రామసభ నిర్వహించి కూలీల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అందుకు కూలీలందరూ సహకరించాలని సర్పంచ్ కూలీలకు తెలియచేశారు. దీంతో మహిళా కూలీలు. ఎస్సై, సర్పంచ్ సూచనల మేరకు ధర్నా చేయడం నిలిపివేశారు.

## దళిత స్పీకర్‌ను అవమానిస్తే ఉపేక్షించేది లేదు



### తాత మధు దిష్టిబొమ్మ దహనం : పాలడుగు వెంకటకృష్ణ

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు, తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా మండల పార్టీ ఆధ్వర్యంలోమంగళవారం మండల కేంద్రంలో తాత మధు వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మలు దగ్ధం చేసినిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ.. దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావులతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు కావాలనే నల్ల టీ-షర్టులు ధరించి శాసనసభ పరిసరాల్లో హంగామా చేయడం, పోలీసులతో ఘర్షణకు దిగే విధంగా వ్యవహరించడం అత్యంత శోచనీయమన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికను రాజకీయ రచ్చకు వేదికగా మార్చడం తగదని అన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు కనతల నాగేందర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చింత క్రాంతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భైరి అభిలాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగమణి - అనిల్ యాదవ్, కాడబోయిన రవి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య రాజులతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శాసన మండలి నుంచి తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలి...

**కేసముద్రం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఆక్షేపమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును శాసన మండలి సభ్యత్వాని నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేసముద్రం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సమ్మిగౌడ్ తీవ్రంగా డిమాండ్ చేశారు. ?కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన నిర్వహించారు.??ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్పీకర్ పదవికి, దళిత సమాజానికి వ్యతిరేకంగా మాట్లాడటం రాజ్యాంగ విలువలను తీవ్రంగా అవమానించడమేనని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ..."ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన తీరు అత్యంత హేయమైనదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య పద్ధతులను కించపరిచే హక్కు ఎవరికీ లేదని తెలిపారు. తాతా మధుపై తక్షణమే అనర్హత వేటు వేసి, శాసన మండలి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు." కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు,రావుల మురళి, బండారు వెంకన్న, కదిర సురేందర్, వల్లందాసు రవి, తరాల వీరేష్,రాంబాబు,రడెం వెంకన్న, రడెం శ్రీనివాస్,పోలెపాక నాగరాజు, ఆయూబ్ ఖాన్, శ్రీహరి, దామరకోండ ప్రవీణ్,సామల నరసయ్య,కొలిపాక వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కల్వల సర్పంచ్ సునీత రాంచంద్రు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పీపుల్స్ డైరీ
కరీంనగర్
బుధవారం, 9 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 176




## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు

**కరకగూడెం, సెప్టెంబర్ 8(పీపుల్స్ డైరీ) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డిఏ సెర్ప్ , విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు కరకగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు. గత ఏడాది నిర్వహించిన ఉల్లాస్ "అమ్మకు అక్షర మాల" కార్యక్రమం ద్వారా విద్యను అభ్యసించిన 150 మందికి పైగా మహిళా అభ్యాసకులు, విద్యార్థులతో కలిసి అక్షర మాల పక్షోత్సవాల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. "చదువే వెలుగు, అక్షరాస్యతే అభివృద్ధి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ "మనం మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు, మన చుట్టూ ఉన్న నిరక్షరాస్యులకు కూడా విద్యను అందించాలి. చదువు మధ్యలో ఆపేసిన వారితో ఓపెన్ టెన్త్, ఇంటర్ కట్టించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సెర్ప్ బి. వినోద్ క్రాంతి, హైస్కూల్ ఇంచార్జ్ పుష్పలత, సీసీలు విజయలక్ష్మి, సత్యనారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, ఉపాధ్యాయులు, అభ్యాసకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం



**ఏన్కూర్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో క్రీడలపై అవగాహన కల్పించాలని, క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చని మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి అన్నారు. ఏన్కూర్ లోని తెలంగాణ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌ను ఎంఈఓ వాసవి దేవి జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభ పోటీల ద్వారా వెలుగులోకి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల స్థాయిలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ కన్వీనర్ పి. వీరయ్య, వివిధ పాఠశాలల పీఈటీలు, పీడీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సిడిపిఓ



**ఏన్కూరు, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని కొత్త మేడిపల్లిలో అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం సిడిపిఓ ఉమా పరిశీలించారు. ప్రభుత్వం ఉద్యోగం అవకాశం కల్పించి ప్రజల సేవ చేయాలని విధులు బాధ్యతలను గుర్తు చేస్తూ హోదా కల్పించిన, హోదాను పక్కనపెట్టి సామాన్య ఉద్యోగిలా మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ఏ విధంగా పౌష్టికాహారం అందుతుందని ఆకస్మిక తనిఖీ చేసి, వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. కామేపల్లి ప్రాజెక్టు సిడిపిఓ ఉమా, మండల కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త మేడిపల్లి గ్రామానికి వెళ్లడానికి సరైన రహదారి లేకపోవడం అక్కడ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు ఏ విధంగా పౌష్టికాహారం అందుతుందన్న విషయాన్ని స్వయంగా పరిశీలించేందుకు క్రమశిక్షణ నిబద్ధత కలిగిన ఉద్యోగిగా కామేపల్లి ప్రాజెక్టు సిడిపిఓ ఉమా కొత్త మేడిపల్లి గ్రామాన్ని కాలినడకన వెళ్లి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

## శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న బుల్లెట్ సైలెన్సర్ల ధ్వంసం

### రోడ్డు రోలర్‌తో సైలెన్సర్లను తొక్కించి ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులు



**ఖమ్మం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలకు కంపెనీ నిర్దేశించిన ఒరిజినల్ సైలెన్సర్లనే వినియోగించాలని, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చుకుని ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దంతో వాహనాలు నడపడం, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్చడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల ప్రశాంతత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శబ్ద కాలుష్య నియంత్రణకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో 1654 బుల్లెట్ సైలెన్సర్లను తొలగించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# గోదావరి, సాగర్ జలాలను తాగునీటి అవసరాలకు వినియోగించాలి

### పల్లెగూడెం ఎన్ఎస్పి కాలువ పునరుద్ధరణ పనులు, వి.వి. పాలెం డీప్‌కట్ వద్ద జలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ఖమ్మం, సెప్టెంబరు 8 (పీపుల్స్ డైరీ) :** సాగర్, గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతతో కాపాడుకోవాలని, రైతులు నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్పీ కాల్వ లింకు కెనాల్ పునరుద్ధరణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగర్ జలాల ప్రవాహాన్ని పరిశీలించి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువుకు నీటి సరఫరా జరిగే కాలువ, తూము మరమ్మత్తు పనులపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలువ పరిస్థితి, సాగర్ కాలువ నుంచి ఏదులాపురం చెరువు వరకు ఉన్న దూరం, నీటి సాఫీగా ప్రవహించేందుకు అనువైన పరిస్థితులు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరితగతిన కాలువ, తూము పునరుద్ధరణ పనులను పూర్తిచేయాలని, త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం పరిధిలో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పై ఆరా తీశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఏ ఒక్కరు మిస్ కాకుండా ప్రతి ఒక్కరిని హియరింగ్ కు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపా లెం డీప్‌కట్ వద్ద జలాల పరిస్థితిని పరిశీలించారు. అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ప్రస్తుతం సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గోదావరి, సాగర్ నుంచి తరలిస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించాలని, త్రాగునీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రాధాన్యత క్రమంలో నీటిని వినియోగించాలని అన్నారు. వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాస్, వైరా ఈఈ బాబురావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, తహసీ ల్దార్లు వినయేందర్ రెడ్డి, అరుణ, ఇరిగేషన్ ఏఈ విక్రమ్ తో పాటు పలువురు మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** బాల్య వివాహాలను అరికట్టేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించిందని, బాల్య వివాహాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున, ఇటువంటి వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని పోలీస్ కమిషనర్ తెలిపారు. బాల్య వివాహాలకు పాల్పడే వారు, ప్రోత్సహించే వారు, సహకరించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కూసుమంచి బోటిమీడి తండా, తల్లాడ మండలం అన్నారుగూడెం, వైరా మండలం తాటిపూడి, సత్తుపల్లి బేతుపల్లి, కామేపల్లి మండలం బాసిత్ నగర్, బోనకల్ మండలం పెద్దబీరవల్లి, వైరా మండలం, గన్నవటం. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఎనిమిది బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు సకాలంలో జోక్యం చేసుకుని వివాహాలను నిలిపివేశారని తెలిపారు. అదేవిదంగా 12 కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నా రు. బాల్య వివాహాల నివారణకు తల్లిదండ్రులు, ప్రజలు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పోలీస్ శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

### ముందస్తు సమాచారం ఆధారంగా సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వాహకులు, కమిటీ సభ్యులు, మండపం ప్రాంతం, నిమజ్జన వాహనాలు తదితర వివరాలను నిర్వాహకులు ఆన్‌లైన్ పోర్టల్‌లో ముందస్తు గా నమోదు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్‌లో 2026 గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగిం పుకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్ అందుబాటులో ఉందన్నారు. మండపాల వివరాలు ముందుగానే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటం ద్వారా ప్రాంతాల వారీగా అవసరమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన మార్గాల ప్రణాళిక, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## విమర్శలు విధానాలపై ఉండాలి వ్యక్తులపై కాదు

### టీడీపీ నియోజకవర్గ నాయకులు ధర్మరాజుల శంకర్



**పినపాక, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** చట్టసభలు ప్రజాస్వామ్యానికి పవిత్రమైన వేదికలు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు తమ అభిప్రాయాలను, విమర్శలను బలంగా వ్యక్తం చేసే హక్కు కలిగి ఉంటారు. అయితే ఆ విమర్శలు వ్యక్తిగత దూషణలు, అనుచిత పదజాలానికి దారితీయకూడదు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజం. అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, విమర్శించడం ప్రజాస్వామ్యంలో భాగమే. కానీ విమర్శ విధానాలపై ఉండాలి... వ్యక్తులపై కాదు. రాజకీయ పోరాటం ప్రజా సమస్యలపై ఉండాలి... వ్యక్తిగత దూషణలపై కాదు. చట్టసభల్లో మాట్లాడే ప్రతి మాట ప్రజలకు ఒక సందేశాన్ని ఇస్తుంది. అందుకే ప్రజాప్రతినిధులు సంయమనం, హుందాతనం పాటిస్తూ సభ గౌరవాన్ని కాపాడా ల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీ తరఫున మా అభిప్రాయమని స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నా వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను, చట్టసభల ప్రతిష్ఠను ప్రతి ఒక్కరూ గౌరవించాలి. ప్రజా సమస్యలపై ఎంతటి బలమైన పోరాటమైనా చేద్దాం కానీ మన మాటల్లో హుందాతనం, మన ప్రవర్తనలో సంయమనం ఉండాలి. అదే ఆరోగ్యకరమైన ప్రజాస్వా మ్యానికి బలమైన పునాది అని ధర్మరాజుల శంకర్ అన్నారు.

## కొత్త మేడేపల్లి పాఠశాలను సందర్శించిన డీఈఓ

**ఏన్కూరు, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని కొత్త మేడిపల్లి పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కోఆర్డినేటర్, మండల విద్యాశాఖ అధికారి సందర్శించడం జరిగింది .మేడేపల్లి గ్రామంలో కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది ఆ యొక్క పాఠశాల పని ఎంతవరకు వచ్చిందని పరిశీలించడానికి జిల్లా విద్యాశాఖ అధికారి వచ్చారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందవలసిన యూనిఫాం, షూస్, పాఠ్యపుస్తకాలు అన్ని అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల యొక్క సామర్థ్యం వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు కంటైనర్ పాఠశాల త్వరలో పూర్తి అవుతుందని విద్యార్థులకు ఎలాంటి సమస్య లేకుండా పాఠశాల ప్రతిరోజు నడపాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ విద్యార్థులకు అందవలసినటువంటి అన్ని రకాల ఉపకరణాలు అందించినట్లు చెప్పారు. ప్రతిరోజు పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు హాజరవుతున్నారని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థుల ప్రగతి పరిశీలన చేశారు. పాఠశాల సందర్శనకు జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ, కాంప్లెక్స్ సిఆర్‌పి పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో చేయాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 8 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో వినాయక నిమజ్జన వేడుకలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తో కలిసి, వినాయక నిమజ్జన వేడుకలపై రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, పోలీస్ తదితర శాఖల ఉన్నతాధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి, కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాల్లో, నిమజ్జన ఘాట్ల వద్ద పోలీస్ శాఖ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా రూట్ డైవర్షన్ ప్రణాళికలు అమలు చేయాలన్నారు. విగ్రహాల ఊరేగింపు మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, గుంతల పూడ్చివేత పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. నిమజ్జనం పూర్తయిన వెంటనే వ్యర్థాలను తొలగించేందుకు పారిశుధ్య కార్మికులను షిఫ్టుల వారీగా నియమించాలి. ఊరేగింపు మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సంబంధిత శాఖల వారు సరిచేసి, ఎత్తు పెంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్‌తో పాటు ఘాట్ల వద్ద అదనపు జనరేటర్లు, హైమాస్ట్ లైట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పురుషోత్తం, డి.ఆర్.ఓ. నాగావాణి, డిఆర్‌డిఓ మధుసూధనరాజు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు రాజేశ్వరీ, గణేష్ ట్రైనీ డిప్యుటీ కలెక్టర్ నితీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**గణపురం, సెప్టెంబర్ 08 (పీపుల్స్ డైరీ) :** మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేశారంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి డిమాం డ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై ఎమ్మె ల్యే శంకర్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను పరిగణ నలోకి తీసుకుని, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌తో పాటు సంబంధిత కాంగ్రెస్ నాయకులపై (బీఎన్ఎస్) 2023లోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపర మైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు కరుణా కర్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతకు బెదిరింపులు, హింసకు ప్రేరేపించే చర్యల నుంచి రక్షణ కల్పించాలని కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com